# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 20, జనవరి 2025 | 16 పేజీలు


## వ్యవసాయ యోగ్యం కానీ భూములను
# క్షేత్ర స్థాయిలో గుర్తించి తొలగించాలి



16లో.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## ఎన్నికల రిజర్వేషన్‌పై
# ఉత్కంఠ..!






2లో..

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణన సర్వే నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఆశావాహులలో గుబులు నెలకొంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న వారు ప్రభుత్వం ప్రకటించనున్న రిజర్వేషన్ల వైపు ఆశగా చూస్తున్నారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ పదవికి ఆశావాహుల సంఖ్య ఎక్కువగానే ఉంది. వీరంతా ప్రజల మద్దతు కూడగట్టుకునేందుకు ఇప్పటికే వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ భారీగా ఖర్చు చేస్తున్నారు. రిజర్వేషన్ ఏది వస్తుందో అంచనాల వేయలేకపోతున్నారు. ప్రధాన పార్టీల్లో భారీగా ఆశావాహులు అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీ నుంచి సర్పంచ్ స్థానానికి పోటీ చేయాలని ఆశిస్తున్న వారి సంఖ్య భారీగానే ఉంది.ప్రధానంగా ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో మండల, గ్రామాల స్థాయిలో క్రియాశీలకంగా వ్యవహరించిన నేతలు టికెట్ల పై ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోకి వలసలు పెద్ద ఎత్తున జరిగాయి. వివిధ పార్టీల క్రియాశీలక నేతలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరికి తోడు కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి వెన్నంటే ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**రిజర్వేషన్ల కోసం ఆశావాహుల ఎదురుచూపు..**
**సర్పంచుల సమరానికి సై అంటున్న యువకులు..!**
**ఇప్పటికే ప్రజలతో మమేకమై భారీగా ఖర్చు ..**
**క్రియాశీలక నేతలకు టికెట్లు లభించేనా..!**
**సర్పంచ్ ఎన్నికలకు సిద్ధమవుతున్న యంత్రాంగం**

## నిరుపేదల సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా వైద్య రైతాంగం పై ప్రత్యేక దృష్టి

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



4లో..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ.జీవన్ రెడ్డి పాల్గొని పంపిణీ చేశారుజగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల పట్టణ , జగిత్యాల అర్బన్ , రూరల్ మండలం , సారంగపూర్ , బీర్పూర్ , రాయికల్ మండలాల సీఎం సహాయ నిధి 1 కోటి 85 లక్షల 20 వేల రూపాయల చెక్కులు లబ్ధిదారులకు..

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు



16లో..

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి రేషన్ కార్డులు అందిస్తామని , రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రేషన్ కార్డుల విషయం లో ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఆదివారం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో చిత్తశుద్ధితో సిఎం రేవంత్ రెడ్డి పనిచేస్తుంటే...

# ఎన్నికల రిజర్వేషన్‌పై ఉత్కంఠ..!

**మొదటి పేజి తరువాయి..**

అయితే ఇప్పుడు పార్టీ మారిన వ్యక్తులకి ఎన్నికలలో టికెట్లు లభిస్తాయా లేదా ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పని చేసిన కార్యకర్తలు నాయకులకు టికెట్లు లభిస్తాయా..అనేది సందేహంగా మారింది. ఈ విధంగా మండలంలో కాంగ్రెస్ పార్టీకి పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పది సంవత్సరాలుగా పార్టీలోనే ఉంటూ గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతూ క్రియాశీలకంగా పని చేసిన కార్యకర్తలు నాయకులకు స్థానిక ఎన్నికల్లో వారు ఆశించిన ఫలితాలు దక్కుతాయో లేదో అని ఆశావాహుల్లో ఆందోళన నెలకొంది.

**రిజర్వేషన్ అంచనా వేయలేని పరిస్థితి..**

పంచాయతీ, ప్రాదేశిక ఎన్నికల రిజర్వేషన్లపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతంలో రిజర్వేషన్ల కేటాయింపు ఎలా ఉంటుందో ముందుగానే ఊహించే అవకాశం ఉండేది. గడిచిన నాలుగైదు పర్యాయాలు వచ్చిన రిజర్వేషన్లను బేరీజు వేసుకొని ఆ తర్వాత ఎన్నికల్లో తమ గ్రామానికి ఫలానా రిజర్వేషన్ వస్తుందని కచ్చితంగా చెప్పగలిగేవారు. అయితే జనాభాలో అధిక సంఖ్యాకులుగా ఉన్న బీసీలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందని జనాభాకు అనుగుణంగా సీట్లు దక్కడం లేదని కొంత కాలంగా బీసీ వర్గాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవుతుంది. ఈ మేరకు అప్పటి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. అందులో భాగంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని అధికారికంగా తెలిపి ఈ మేరకు ప్రభుత్వం ఇటీవల కుల గణన సర్వే చేపట్టింది. దీని ఆధారంగానే మళ్లీ రిజర్వేషన్ ఖరారు చేసి ఎన్నికల్లోకి వెళ్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఏ గ్రామ సర్పంచ్ పదవికి ఏ రిజర్వేషన్ వర్తిస్తుందో అంచనా వేయలేని పరిస్థితి నెలకొంది. ఒకవేళ రిజర్వేషన్ ప్రకటించిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో గ్రామాల స్థాయిలో పూర్తి మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సీట్లు దక్కుతాయా..వారు చేసిన కృషికి ఫలితం దక్కుతుందా..లేదా అనే ఆందోళన వ్యక్తం అవుతుంది. ఇటీవల పార్టీ మారిన క్రియాశీలక నాయకుల పక్షం వైపు సీట్ల మార్పు జరుగుతుందా అనే సందేహంలో ఆశావాహులు ఉన్నట్లు సమాచారం. ఇది ఒక కాంగ్రెస్ పార్టీయే కాకుండా భారాస భాజపా ఇతర పార్టీల నాయకులకు కూడా ఇదే పరిస్థితి వరించనుందా ఒక్కో పార్టీలో నుండి పార్టీకి అతీతంగా అధిక సంఖ్యలో అభ్యర్థులు పోటీలో నిలిచే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది.

**పోటీకి పెద్ద ఎత్తున ఖర్చు..!**

ఎవరిని పలకరించిన సర్పంచ్ స్థానానికి అభ్యర్థి గానే మాట్లాడుతూ చర్చలు జరుపుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ అనే తేడా లేకుండా జిల్లాలోని మండలాల్లోని అన్ని గ్రామపంచాయతీలలోనూ ఆశావాహులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. వార్డు సభ్యుల స్థానానికి అంతగా పోటీ లేకపోయినప్పటికీ సర్పంచ్ ఉప సర్పంచ్ పదవుల పైనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు సమాచారం. జనంలో ఉంటూ పెద్ద ఎత్తున వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మద్దతు కూడా కట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున ఖర్చు చేయడం ప్రారంభించారు. గత పంచాయతీ ఎన్నికల్లో ధన ప్రభావం అభ్యర్థుల గెలుపును నిర్ణయించిందని కాబట్టి ప్రస్తుతం కూడా తప్పదేమో అన్న పరిస్థితి ఏర్పడుతుందని ముందుగానే ఆశావాహులు పల్లెల్లో గ్రామపంచాయతీలలో పండగ వేల ముగ్గుల పోటీలు ఆటల పోటీలు క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తూ ప్రజల మెప్పు పొందడానికి నానా విధాలుగా కృషి చేస్తున్నారు. ఈ ఆశావాహుల కృషికి ఫలితం దక్కనుందా అనేది సందేహంగా మారింది.

# ప్రతీ నిరుపేదకు సంక్షేమ పథకాలు

**అర్హుల ఎంపికే అత్యంత కీలకం.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

ప్రతీ నిరుపేదకు సంక్షేమపథకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలోని శామీర్పేట్, పసరమడ్ల గ్రామపంచాయతీల్లో, బచ్చన్నపేట, నర్మేట మండలపరిధిలో, అలాగే మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులోగల ఇందిరమ్మ కాలనీలో నాలుగవరోజు కొనసాగుతోన్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా క్షేత్రస్థాయిలో సందర్శించి, నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత మేరకు సర్వే జరిగింది? ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి? వంటి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలపై ఆరాతీసి, సందేహాలను నివృత్తి చేసి, భరోసా కల్పించారు. ఈసర్వే ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశిత గడువు (రేపటి) లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. పథకాల అమలులో సమన్వయంతో వ్యవహరించాలని, లబ్ధిదారులఎంపిక నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూకూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి విస్తృత ప్రచార కార్యక్రమాల ద్వారా తీసుకెళ్ళాలని, నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా లబ్ధిదారుల ఎంపిక ముసాయిదా జాబితాను రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతోందని, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకోసం ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభల్లో అభ్యంతరాలను, ప్రజాపాలన సేవాకేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్‌కార్డులకు (లేదా) కొత్త సభ్యుల చేర్పులకు దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీఒక్కరికీ నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులను అందజేస్తామని, కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డుల్లో ఎవరైనా కుటుంబ సభ్యులులేని వాటి దరఖాస్తులను, అదేవిధంగా గతంలో మీసేవా కేంద్రాల్లో కొత్తగా కుటుంబ సభ్యుల చేర్పులకోసం, మ్యుటేషన్స్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ప్రజాపాలన సేవాకేంద్రంలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా క్షుణ్ణంగా సర్వే జరుగుతోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా జిల్లాలో వందశాతం పూర్తయ్యిందని, ఎంపిడిఓ, మునిసిపల్ కమిషనర్ లాగిన్‌లలోని సూపర్‌చెక్‌లు కూడా పూర్తయినట్లు వెల్లడించారు. అలాగే గ్రామసభలను నిర్వహించి, వాటిలో ఈ లబ్ధిదారుల ముసాయిదా జాబితాను ప్రదర్శిస్తామని, అందులో ఏమైనా అభ్యంతరాలు వస్తే ఖచ్చితంగా స్వీకరిస్తామని, ఇంకా ఎవరైనా మొత్తానికే అర్జీ చేసుకోనివారు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. నిరుపేద కుటుంబాలకు లబ్ధిచేకూరే విధంగా పారదర్శకంగా ఈసర్వే చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 21 నుంచి 24వరకు నిర్వహించే గ్రామసభల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతుభరోసా కింద సాగుకు అనువుగాలేని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. ఈ పరిశీలనలో మండలప్రత్యేక అధికారి రామారావునాయక్, తహసీల్దార్ హుస్సేన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:**

నేడు సోమవారం జరుగనున్న ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు విచారణ ప్రక్రియలో జిల్లా, మండల స్థాయి అధికారులు భాగస్వాములైనందున 20వ తేదిన సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు ప్రజావాణి తాత్కాలిక రద్దుపై ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయి విచారణ, 21వ తేది నుండి జరుగనున్న గ్రామసభలు నిర్వహణ విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. రేషన్ కార్డుల విషయంలో అసత్య ప్రచారాలు నమ్మవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరిస్తాం ఇది నిరంతర ప్రక్రియ. దరకాస్తూ చేసుకొని వారి నుండి దరకాస్తూ స్వీకరిస్తాంవరంగల్ జిల్లా కలెక్టర్ డా, సత్య శారదా వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్తఅర్హులైన ప్రతి ఒక్కరికి నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మునిసిపల్ వార్డులలొ పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికు, పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరకాస్తుల స్వీకరిస్తామని, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత



పాటిస్తాం... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రతి ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పాటిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబము 2023 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్కు 6000/ రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/ రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఇవ్వబడుతుంద అన్నారు. వ్యవసాయ యోగమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్కు 6000/ రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/ రూపాయలు ప్రతి ఎకరానికి ఇవ్వబడుతుందన్నారు.

# రేషన్ కార్డుల విషయంలో అసత్య ప్రచారాలు నమ్మవద్దు..

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికి నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మునిసిపల్ వార్డులలొ పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికు, పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరకాస్తుల స్వీకరిస్తామని, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పాటిస్తాం... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రతి ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పాటిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబము 2023 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్కు 6000/ రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/ రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఇవ్వబడుతుంద అన్నారు. వ్యవసాయ యోగమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్కు 6000/ రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/ రూపాయలు ప్రతి ఎకరానికి ఇవ్వబడుతుందన్నారు.

# ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం

**గణపురం జనవరి 19 ప్రభాతవార్త:**

వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని ఆలయ అభివృద్ధిలో ఎల్లవేళలా పాలుపంచుకుంటామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సాయి చైతన్య, కీర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, వేద పాఠశాల విద్యార్థి అఖిల్ సాయి లు, కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. గత సంవత్సరం ఆలయ ప్రాంగణంలో నందీశ్వరుని సాయి చైతన్య, కీర్తి దంపతులు తమ సొంత ఖర్చులతో ప్రతిష్టించారు, అనంతరం మొదటిసారి దంపతులు ఆలయాన్ని సందర్శించి మొదట గణపతి పూజ నిర్వహించిన అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించి శ్రీ భవానీ మాతకు పట్టు వస్త్రాలు చీరే సారె సమర్పించారు. అనంతరం పూజ కార్యక్రమాల అనంతరం అర్చకులు కోటగుల్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు పూలమాలలతో సాయి చైతన్య, కీర్తి దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# పోలీస్ క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో కూడా రాణించి మంచిపేరు తీసుకురావాలి

**అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

కాళేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని కాళేశ్వరం జోన్‌కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు కోరారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు ఆదివారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ మైదానంలో చేపట్టారు. అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు పోలీస్ అధికారులతో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. ఆటల్లో గెలుపోటములనేవి సహజమన్నారు. గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. ఎల్లప్పుడు విధి నిర్వహణలో పోలీసులు ఉంటారని, అలాంటి నిర్విరామ విధులలో ఉన్న పోలీసులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అనేవి నూతన ఉత్సాహంతోపాటు ఉల్లాసాన్ని కలిగిస్తుందని, సిబ్బందికి ఎల్లప్పుడూ పని ఒత్తిడి తట్టుకోవడానికి, శక్తిని ఇవ్వడానికి ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని, ఈ క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. ఈ పోటీలలో రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల



పోలీస్ టీమ్స్ మధ్య షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, టగ్ ఆఫ్ వార్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జవలిన్, అథెలెటిక్స్ క్రీడలలో సెలక్షన్స్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, ఏఆర్ ఏసిపిలు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్ కుమార్ తదితరులున్నారు.

# ప్రతి ఒక్కరి బాధ్యత హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి హమాలీ కార్మిక సంఘం భవనం, రైల్వే స్టేషన్ ఆవరణ లో ట్రాఫిక్ రూల్స్, రాష్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడిరగ్, హెల్మెట్, సీట్ బెల్ట్, వాహన ధ్రువీకరణ పత్రాల ఉపయోగంపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ.... ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా తమ వెహికల్ కి ఇన్సూరెన్స్ తీసుకొని ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదు మరియు అతివేగంగా అజాగ్రత్తగా సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపినప్పుడు అందరూ సీట్ బెల్ట్ ధరించి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ కుటుంబం పట్ల సమాజం పట్ల బాధ్యతగా ఉండి డ్రైవింగ్ చేయాలని, తద్వారా



రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. అలాగే ఎవరైనా రోడ్డు ప్రమాదాల బారిన పడితే వారి సమాచారం పోలీసు వారికి, 108కి అందించి, ఇంకా వారిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించడంలో సహాయపడాలని సూచించారు. మన నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల కొన్ని కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని తెలిపారు.

# సాంఘిక, సామాజిక బహిష్కరణను ఖండిస్తున్నాం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎలకలపల్లి మాజీ సర్పంచ్ రాగం శ్రీనివాస్ యాదవ్ కుటుంబానికి జరిగిన సాంఘిక, సామాజిక బహిష్కరణను గ్రామస్తులతోపాటుగా జిల్లా యాదవ సంఘం తరుపున అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శిలారపు యాదవ్, జీఓఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్ ఖండిరచారు. ఎలకలపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 14న జరిగిన ఎలకలపల్లి మాజీ సర్పంచ్ రాగం శ్రీనివాస్ యాదవ్ కుటుంబానికి స్మశాన వాటికకు సంబంధించి జరిగిన సాంఘిక, సామాజిక బహిష్కరణ చాలా హేయమైన చర్యగా వారు భావించారు. ఇది సమాజం ఉన్న అందరికీ జరిగిన అవమానమని, ఎల్కలపల్లి స్మశాన వాటిక ప్రభుత్వ స్థలంలో ఉన్నదని, ప్రభుత్వ నిధులు వినియోగించి నిర్మించిన స్మశాన వాటికలో అన్ని వర్గాల ప్రజలకు హక్కు, అనుమతి ఉంటుందని, అలాంటి స్మశాన వాటికకు గుంటూరు రెడ్లుగా చెప్పబడే ఒక వర్గం వారు మాకే సొంతం, మీరు ఎవరు కూడా ఈ స్మశాన వాటికకు రాకూడదనని, ఇది మా గుంటూరు రెడ్లు మాత్రమే ఇందులో కార్యక్రమాలు చేసుకుంటామని, మీకు ఇక్కడికి రావడానికి అనుమతి లేదని బహిష్కరిస్తున్నామని అనడంతో పోలీస్ సహకారంతో ఖననం చేసుకునే పరిస్థితి వచ్చిందని, ఇక్కడికి వచ్చిన వారందరం కూడా దీన్ని ఖండిరచారని, దీనిపై రాగం శ్రీనివాస్ యాదవ్ పోలీస్ స్టేషన్లు పిటిషన్ ఇచ్చిన ఇప్పటి వరకు వారి మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అరెస్టు చేయలేదని, వెంటనే వారిని అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మేకల కొమురయ్య, బక్కతట్ల కుమార్, పల్లె శ్రీనివాస్, రాజమణి, వినోద్, మల్లెత్తుల నాగరాజు, ఐలన్న, పెద్ద కొమురయ్య, అర్కుటి కొమురయ్య, వరుణ్, సతీష్ తదితరులున్నారు.

# తలసేమియా బాధిత పిల్లలకు రక్తదానం చేసిన శ్రీనివాస మిత్రులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జగిత్యాల జిల్లా శ్రీనివాస మిత్రుల మొదటి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ శ్రీనివాస్ గారు డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ జగిత్యాల వాట్సాప్ అడ్మిన్ రాజేశుని శ్రీనివాస్, ఏ ఎస్ ఐ ఆఫ్ పోలీస్ స్పెషల్ బ్రాంచ్ జగిత్యాల, డాక్టర్ రాచకొండ, ఉట్నూరు శ్రీనివాస్ రెడ్డి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్లల శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వార్షికోత్సవానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 300 మందికి పైగా శ్రీనివాసులు తరలివచ్చారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభించి తలసేమియా బాధితులకు రక్తదానం చేసారు. రక్తదాన శిబిరంలో 40 మంది శ్రీనివాసులు పాల్గొని రక్తదానం చేసారు. రక్తదానం చేసిన వారందరికీ రెడ్ క్రాస్ సంస్థ వారి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధికి గురైన చిన్నారికి జీవితాంతం రక్తం ఎక్కిస్తూనే ఉండాలి. ఈవ్యాధి ముఖ్యం గా రెండు రకాలు. 1. ఆల్ఫా తలసేమియా, 2. బీటా తలసేమియా. తలసేమియా రక్తంపైన తన ప్రభావాన్ని చూపిస్తుంది. శ్వాసతో పీల్చుకునే ఆక్సిజన్ను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ హిమోగ్లోబిన్ అందిస్తుందన్నారు. తర్వాత వేదికపై వున్నా శ్రీనివాస్ పేరు గల వలువురు మాట్లాడుతూ గత 20 నుండి 30 సంవత్సరాల మధ్య కాలంలో శ్రీనివాస్ పేరు కనుమరుగవుతున్నందున శ్రీనివాస్ అనే పేరును మళ్ళీ ప్రతి కుటుంబంలో ఒకరి పేరు పెట్టుకునేల శ్రీనివాస్ అనే వాట్సాప్ గ్రూపును తయారుచేసి సేవా కార్యక్రమాలు చేస్తూ తల సేమియా బాధిత పిల్లలకు మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జగిత్యాల జిల్లాలో శ్రీనివాసుల మొదటి వార్షికోత్సవం, తల సేమియా బాధిత పిల్లలకు రక్తదానం శిబిరం నిర్వహించిన రాజేశుని శ్రీనివాస్ కు, తల సేమియా బాధిత పిల్లలకు రక్తదానం చేసిన శ్రీనివాస మిత్రులకు, కార్యక్రమం నిర్వహించుకునేందుకు రెడ్డిస్ ఫంక్షన్ హాల్ యాజమాన్యానికి జగిత్యాల జిల్లాలోని శ్రీనివాస మిత్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో పిట్టల శ్రీనివాస్, పాక శ్రీనివాస్, పాత శ్రీనివాస్, గుండి శ్రీనివాస్ శర్మ, గాజుల శ్రీనివాస్ మరియు జగిత్యాల జిల్లా లోని వివిధ మండలాల నుండి వచ్చిన తదితర శ్రీనివాస పేరు గల సభ్యులు 300 మంది పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును ప్రారంభించిన బచ్చు భాస్కర్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉండడంతో వాహనదారుల తోపాటు కొత్త మార్కెట్ కు వస్తున్న వాహనాలతో రద్దీగా ఉండేది. ఈ పెట్రోల్ బంకును కోరపల్లి రోడ్డులో ఇక్కడి నుండి బంకును నిర్వాహకులు అక్కడికి షిఫ్ట్ చేశారు. దీనిలో భాగంగా ఆదివారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పెట్రోల్ బంక్ ప్రముఖ వ్యాపారి బచ్చు భాస్కర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు బచ్చు భాస్కర్ మాట్లాడుతూ ప్రతినిత్యం మండలాది వాహనాలు మార్కెట్ యార్డుకు వస్తూపోతూ ఉంటాయని, అదే విధంగా ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు క్వాలిటీతో కూడిన పెట్రోల్ అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రాంతంలో బంకును ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వాహనదారులందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ఘనంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ వివాహ పరిచయవేదిక

*జనగామ టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :*

జనగామ విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జిల్లాసంఘం పర్యవేక్షణలో స్థానిక జూబ్లీగార్డెన్లో విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయవేదిక కార్యక్రమం విశ్వకర్మీయుల ఆత్మీయసమ్మేళనం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు దీగోజు నరసింహచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షులు అడ్లూరి రవీంద్రాచారి,ఆరాధ్య ఫౌండేషన్ అధ్యక్షులు తాడోజు శ్రీకాంతరాజ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

# పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జూలపల్లి మండల కమిటీ సమావేశం ఆదివారం రోజున ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా జిల్లా సీపెల్లి రవీందర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కేటగిరీల వారిగా వేతనాలను పెంచాలని స్టేటస్ కల్పించాలని బకాయి వేతనాలు చెల్లింపులో జరుగుతున్న జాతీయపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీల్లో సుమారు 60,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు,కార్మికులు పని చేస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధం,మంచినీటి సరఫరా, వీధి లైట్లు,డంపింగ్ యార్డ్స్, హరితహారం,పల్లె పకృతి వనాలు, వైకుంఠధామాలు, డ్రైవర్లు,ఆఫీసు నిర్వహణ తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారీగా పనులు చేస్తున్నాం.గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారు. 2018 సం++లో గత రాష్ట్ర ప్రభుత్వం జీ.ఒ. నెం. 51ని విడుదల చేసి సిబ్బంది వేతనాలను రూ.8,500/లకు పెంచింది.వేతనాలు పెంచుతూనే పంచాయితీ కార్మికుల మెడకు ఉరితాళ్ళను బిగిస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. మల్టీపర్పస్ వర్కర్లుగా మార్చిన తరువాత ఎవరైనా ఏపనినైనా చేయాలనే నిబంధన పెట్టి కార్మికులపై ఒత్తిడి పెంచి బలవంతంగా పనులు చేయించడంతో ఇతర పనులపై వారికి నైపుణ్యం లేక అనేక జిల్లాలలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదు. దీంతో ఆ కార్మికుల కుటుంబాలను ఆదుకోనే దిక్కులేక రోడ్డున పడ్డాయి. కావున పంచాయితీ ఉద్యోగ కార్మికుల సేవలను గుర్తించాలని పంచాయతీ సిబ్బందిని అందరిని పరనం చేయాలని జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కేటగిరీల వారీగా పెంచాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు ఆసంపెల్లి బానయ్య,ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల నాగేశ్వర్,చిప్ప సత్యం,రామచందర్,నాగయ్య, బండారి రాజయ్య,లచ్చయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా వైద్య రైతాంగం పై ప్రత్యేక దృష్టి
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ.జీవన్ రెడ్డి పాల్గొని పంపిణీ చేశారుజగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల పట్టణ , జగిత్యాల అర్బన్ , రూరల్ మండలం , సారంగపూర్ , బీర్పూర్ , రాయికల్ మండలాల సీఎం సహాయ నిధి 1 కోటి 85 లక్షల 20 వేల రూపాయల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతుంది 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పాలన నడిచిందికాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలకు మిన్నగా మన ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం గతంలో అమలు చేసిన కార్యక్రమాలు అన్ని కొనసాగిస్తూ వాటికి అదనంగా ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మనకు ప్రాథమిక హక్కులలో భాగంగా ఉచిత విద్య ఉచిత వైద్యం ఈ రెండు కల్పింప చేయడం ప్రభుత్వ బాధ్యవైద్య సదుపాయానికి సంబంధించి ప్రభుత్వపరంగా అవకాశాలు ఏ మేరకు ఉన్న వాటిని మనం పొందే ప్రయత్నం చేస్తూ ప్రభుత్వపరంగా పొందలేని సమయంలో ప్రైవేట్ హాస్పిటల్ లో ఆశ్రయించడం సహజంప్రభుత్వ పరంగా ఆరోగ్య శ్రీ లో జరిగే వైద్య సదుపాయాలను వినియోగించుకివాలి సీఎం సహాయనిధి ద్వారా కొంత మాత్రమే మనకు లబ్ది చేకూరుస్తుంది కానీ ఆరోగ్య శ్రీ ద్వారా పూర్తిగా వైద్య సదుపాయం పొందవచ్చు అని అన్నారుకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు అండగా నిలుస్తున్నాం అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలు వివరించారు1 తెలంగాణ రాష్ట్ర మహిళా సంక్షేమమే ద్యేయంగా ఉచిత బస్ రవాణా సౌకర్యం2 నిరుపేదలు అయిన దళితులు గిరిజనులు బలహీన వర్గాలు అల్పసంఖ్య వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్య సదుపాయం అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు 80 శాతం ప్రజలు ఉచిత విద్యుత్ పొందుతున్నారు అని అన్నారు3 రైతులకు ఏకకాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల వరకు రుణమాఫీ 85 శాతం జరిగింది అన్నారుఇంకో 25 శాతం మిగిలి ఉంది అని అన్నారు 2 లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి ఉంది కాని నిధుల కొరతతో మాత్రమే జాప్యం అవుతుంది అని అన్నారుగతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ వడ్డీ మాఫీ గాని మిగిలిపోయిందిదశలవారీగా ఇవ్వడంతో ఆ డబ్బులు వడ్డీకి పోయాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంగా రుణమాఫీ చేసిందని అన్నారుబిజెపి ప్రభుత్వానికి అసలు రుణమాఫీ ఆలోచననే లేదని అన్నారుపెట్టుబడి దారులకు మాత్రమే బీజేపీ లక్షల కోట్ల అప్పుల రుణాన్ని బ్యాంకుల ద్వారా మాఫీ చేస్తుంది కానీ రైతులకు రుణమాఫీ చేసే ఆలోచన లేదు అని అన్నారు గతంలో రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పడకుండా అప్పటి యూపీఏ కేంద్ర ప్రభుత్వం యూపీఏ చైర్ పర్సన్ గా సోనియా గాంధీ ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేశారని అన్నారుకేంద్ర ప్రభుత్వం బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేస్తే 2 లక్షల పైన ఉన్న వారు కూడా రుణమాఫీ చేయవచ్చని అన్నారుకేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వాలకు రుణమాఫీ చేయడానికి సహాయం వారి బాధ్యతగా సహాయం అందించాలని అన్నారుగ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారుగతంలో ఆరోగ్య శ్రీ 5 లక్షలు ఉన్న పరిమితి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది 10 లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయం పొందవచ్చు అని అన్నారురేషన్ కార్డుల జాబితాలో పేరు రానివారు ఆందోళన చెందవద్దని రేషన్ కార్డ్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు21వ తేదీ నుండి గ్రామసభ వార్డు సభలలో పేరు నాని వారు మళ్లీ నమోదు చేసుకోవాలని అన్నారుగత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారుఅర్హత కలిగిన వారందరికీ గృహ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు నియోజకవర్గానికి 3500 ఇండ్లు పంపిణీకి ప్రభుత్వ స్వీకారం చుట్టిందని పూర్తిగా ఇల్లు లేని వారు వికలాంగులు ఒంటరి మహిళలకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారుగత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ అని ఎంతమందికి ఇచ్చిందో తెలియదు కానీ గ్రామాలలో వెళ్తే ఇందిరమ్మ గృహ సదుపాయాలు మాత్రమే కనిపిస్తాయని అన్నారుపార్లమెంట్ ఎన్నికలలో ఆశించిన ఫలితం పొందలేకపోయినా ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో గల్ఫ్ లో అకాల మరణం పొందిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల సహాయం అందే విధంగా కార్యక్రమాన్ని అమలు జరిగే విధంగా చేయగలిగాను అని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జున్ను రాజేందర్, ఎం ఎ బారి ,బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ,పిప్పరి అనిత, రాధా కిషన్ రావు, యూత్ కాంగ్రెస్ జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు నల్ల స్వామి రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తైక్వాండో కలర్ బెల్టులు, సర్టిఫికెట్ల ప్రధానోత్సవం

కోరుట్ల ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణం లోని నవ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఆదివారం రోజున మాస్టర్ తైక్వాండో క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో తైక్వాండో కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ మాస్టర్ జి సంతోష్, కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ ఎస్ సంతోష్ సమక్షంలో సుమారు 75 మందికి తైక్వాండో ప్లేయర్స్ కి బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించి, అర్హతను బట్టి బెల్టులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్త, మోటివేషన్ స్పీకర్ విజేత స్టూడెంట్స్ కౌన్సిలింగ్ సెంటర్ అధినేత పుప్పాల నవీన్ , మాస్టర్ తైక్వాండో క్లబ్ మెట్పల్లి ప్రెసిడెంట్ ఎలుగందుల అజయ్ కుమార్ పాల్గొనగా, ప్రముఖ మోటి వేషన్ స్పీకర్ పుప్పాల నవీన్ మాట్లాడుతూ తైక్వాండో ప్లేయర్స్ కి జీవితంలో తైక్వాండో ఎలా ఉపయోగపడుతుంది, భవిష్యత్తులో తైక్వాండో శిక్షణ మరియు సర్టిఫికెట్ల ద్వారా ఉన్నత శిఖరాలను ఎలా అదిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోలా గంగారావు మాస్టర్ , కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పెండ్లి రాజేందర్ మాస్టర్ ఎగ్జామినర్స్ గా వ్యవహరించారని మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, తైక్వాండో నేషనల్ రెఫరీ, తైక్వాండో నేషనల్ కోచ్, సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనర్ నావనంది రమేష్, అసిస్టెంట్ మాస్టర్స్ గజం దీక్షిత, రోహిత్, జశ్వంత్, నవ జ్యోతి హై స్కూల్ కరస్పాండెంట్ సుజాత మేడం, అధ్యాపక బృందం , టీచర్ పావనిలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామంలో మరణించిన గుగ్గిళ్ళ గంగారాం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అయన వెంట మాజీ సర్పంచ్ గాజోజి చారి, గంద్ర సురేందర్ రావు, తోకల దయాకర్, రాజారపు రమేష్, జవ్వాజి శ్రీనివాస్, జలేందర్ గౌడ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరిపెల్లి శాలిని మిస్సింగ్ కేసు నమోదు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన చెరిపెల్లి శాలిని అదృశ్యం కేసును కమలాపూర్ పోలీసులు నమోదు చేశారు. శనిగరం గ్రామానికి చెందిన చెరిపెల్లి లత భర్త భాస్కర్ తన కూతురు చెరిపెల్లి శాలిని (19) తన కూతురు ఇంట్లో నుండి వెళ్లిపోయిందని లత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

# కోరుట్ల వార్త



## ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం కోరుట్ల పట్టణంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రజలందరికీ మంచి జరగాలని, పార్టీ బలోపతానికి తన వంతుగా సహాయ శక్తుల కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి టౌన్ ప్రెసిడెంట్ మహ్మద్ అఖీల్, మెట్‌పల్లి సెక్రటరీ మహ్మద్ ముక్రం, కోరుట్ల ఎంఐఎం పార్టీ ప్రధాని కార్యదర్శి అబ్దుల్ వాజిద్ , సహాయ కార్యదర్శి రహీం,అబ్దుల్ కలీం,కె.సురేష్,సీనియర్ నాయకుడు చాంద్,యూనస్, ముజాహిద్, హఫీజ్ ఖురేషి, నిజాం,ఫయాజ్,మొయిన్ ఉద్దీన్,హాజీ,ఎండీ సల్మాన్, సమీర్,ఉమైర్,వసీం,సమీర్, షకీల్, హస్సం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో తల్లిదండ్రులకు ఆటల పోటీలు

కోరుట్ల, ప్రభాతవార్త:

కోరుట్ల పట్టణం సాయిరాంపుర కాలనిలోగల శ్రీ చైతన్య స్కూలు కి



చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యం వారిచే నిర్వహించే ఫిట్ ఇండియా లో భాగంగా స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని సత్తా చాటారు. ఈ పోటీలను కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ ఆటల పోటీలను ప్రారంభించి, భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని కొనియాడారు . ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ రేణుక మాట్లాడుతూ ఈ బిజీ లైఫ్ లో ఆటల వలన మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజు, కో ఆర్డినేటర్ నాగరాజ్, అకాడమిక్ డీన్ రాజశేఖర్, సి బ్యాచ్ ఇంఛార్జి అనిల్, ప్రైమరీ ఇంఛార్జి రష్మి, పిపిటీ ఇంఛార్జి ఉషారాణి,పి.ఇ.టి లు ప్రనయ్, సాత్విక మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్ టి,ఎస్ సి, మైనారిటీ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం

భీమారం, ప్రభాతవార్త:

రాష్ట్ర కార్యదర్శి రేండ్ల లచ్చయ్య పటేల్, రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల లక్ష్మణ్ ల్యే ఆదేశానుసారం భీమారం మండల నూతన కమిటీ ని నియమించారు. భీమారం మండలం అధ్యక్షునిగా ప్యాటా నరహరి పటేల్, ఉపాధ్యక్షులుగా సుందరగిరి నర్సాయ్య గౌడ్, జగిత్యాల జిల్లా కార్యదర్శి నీలి అంజయ్యను నియమించారు. ఈ కార్యక్రమంలో నెరేటి మల్లేశం, చెక్కపెల్లి శంకర్, కాల్వ లింబద్రి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. పట్టణంలోని 34 ,33, 45 వార్డుల్లో 70 లక్ష రూపాయల టీయూఎఫ్ ఐడీసీ నిధులతో చేపడుతున్న సీసీరోడ్ల పనులు, సీసీ మురికి కాలువల నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం 34వ వార్డులో శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజ్ఞ మున్నూరు కాపు యువజన సంఘం నూతన భవనాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారుమున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నామని, రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రజలకు త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, కౌన్సిలర్ లు పిట్ట ధర్మరాజు, బోడ్ల జగదీష్, రజనీ నరేందర్, కుసరి అనిల్, కూతురు రాజేష్, కూతురు పద్మ, లత జగన్, గుర్రం రాము, జుంబర్తి రాజ్ కుమార్,కోరే గంగమల్లు, అల్లేగంగాసాగర్, నాయకులు క్యాదసు నాగయ్య, దుమాల రాజ్ కుమార్, వెంకన్న, ఆరుముల్ల పవన్, చిట్ల రవి, గంగం వేణు, క్రతోజ్ గిరి, సుమన్ రావు, ప్రభాత్, శరత్ రావు,రంగుమహేష్,పుల్ల మల్లయ్య, పోతునుక మహేష్ ,అహమ్మద్, పవన్ గౌడ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సాయి, రెడ్డి, శ్రీనివాస్, మహేష్, గట్టు రాజు, ఏనుగుల రాజు, జంగిలి శశి, కోటేశ్వర రావు, దాసరి ప్రవీణ్, లవంగ శ్రీనివాస్, సంకె మహేష్, ఏశ అనిల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ను కలిసిన కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



94 మంది గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల చొప్పున రూ.4 కోట్ల 70 లక్షల నిధులను త్వరగా విడుదల చేయాలని సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రి డి. శ్రీధర్ బాబు లను కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి లు ఆదివారం ఒక హోటల్ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కె. రామక్రిష్ణా రావు వద్ద ఉన్న పెండింగ్ ఫైల్ ను ఆమోదింప చేయాలని భీంరెడ్డి, దేవేందర్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి వారు సానుకూలంగా స్పందించారు. గల్ఫ్, ఇరాక్ లతో పాటు సింగపూర్, మలేసియా తదితర 18 ఈసీఆర్ దేశాలలో మృతి చెందిన కార్మికులకు కూడా ఎక్స్ గ్రేషియా వర్తింపజేయాలని వారు కోరారు. రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరి పత్రాలు జారీ చేసి నిధుల విడుదల కొరకు ఎదిరి చూస్తున్నవారి వివరాలు జిల్లా వారీగా. జగిత్యాల (31), నిజామాబాద్ (28), రాజన్న సిరిసిల్ల (8), నిర్మల్ (5), కామారెడ్డి, సిద్దిపేట నాలుగు చొప్పున, కరీంనగర్, మంచిర్యాల మూడు చొప్పున, మెదక్ (2), వరంగల్, హన్మకొండ, పెద్దపల్లి, నల్గొండ, సంగారెడ్డి, రంగారెడ్డి ఒకటి చొప్పున మొత్తం 94. అంతకు ముందు శనివారం సాయంత్రం ప్రవాసులతో సింగపూర్ లోని తెలంగాణ కల్చరల్ సొసైటీ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం (మీట్ అండ్ గ్రీట్) కార్యక్రమంలో సీఎం ఏ. రేవంత్ రెడ్డి, మంత్రి డి. శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస రెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. సి. రోహిన్ రెడ్డి, సింగపూర్ తెలంగాణ సంఘం అధ్యక్షులు గడప రమేష్, మాజీ అధ్యక్షులు నీలం మహేందర్, వ్యవస్థాపక అధ్యక్షులు బండ మాధవ రెడ్డి, సునీతా రెడ్డి, కాసర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లండన్ టవర్ బ్రిడ్జి పై తెలుగోళ్ల ప్రదర్శన

**రెండుసార్లు ఎత్తిన టవర్ బ్రిడ్జి**

**తెలుగోళ్ల వీక్షణకై ఏర్పాటు**

**థామస్ రివర్లో అరుదైన ప్రదర్శన**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



లండన్ థామస్ రివర్ గుండా సముద్రంలో షిప్ ల రాక పోకలకై రెండుగా విడిపోయే లండన్ టవర్ బ్రిడ్జి పై తెలుగోళ్ళ కనుల విందైనా ప్రదర్శన ఆదివారం చేపట్టారు. తెలంగాణ ముద్దు బిడ్డలైన జగిత్యాల వాసులు అంది వంశీకృష్ణ, సింధు లు లండన్ లోని తెలుగువారి వినోదాలకై ఈస్ట్ లండన్ ఎంటర్టైన్మెంట్ అనే సంస్థ ను స్థాపించి తెలుగు వారి సంస్కృతిక వారసత్వ పండుగలతోపాటు అనేక ఈవెంట్లను నిర్వహిస్తూ తెలుగువారు ఎక్కడైనా తక్కువేమీ కాదని ప్రపంచానికి చాటుతూ తెలుగోళ్ళ సమైక్యతను నిలుపుతూ వస్తున్నారు. ఇలా లండన్ లో ఉన్న 650 మంది తెలుగువారిలో సంక్రాంతి సంబరాల్లో ఆనందాన్ని పెంచాలని తలిచారు. కేవలం పెద్ద పెద్ద షిప్ లు వెళ్లే సమయాల్లో ఎత్తే లండన్ టవర్ బ్రిడ్జి ను ఎత్తేందుకు అక్కడి ప్రభుత్వం తో అనుమతి పొంది రెండు సార్లు బ్రిడ్జి ని ఎత్తారు. బోట్లలో వెళ్లిన 650 మంది తెలుగువారు క్రింద నుంచి అద్భుత్వాన్ని చూసి తరించిపోయారని నిర్వాహకులు పేర్కొన్నారు. కేవలం నౌక ల రాకపోకల సమయాల్లోనే ఎత్తే ఈ బ్రిడ్జి ని వినోదాన్ని పంచిన ఈస్ట్ లండన్ ఎంటర్టైన్మెంట్ అనే సంస్థ నిర్వాహకులు వంశీ, సింధులు తెలుగువారికి గర్వకారణమని పలువురు కొనియాడుతున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల బీజేపీ సీనియర్ నాయకులు సీపెల్లి రవీందర్ తల్లి సీపెల్లి గంగమ్మ (109) మరణించగా వారి కుటుంబ సభ్యులను కోరుట్ల మండలం కల్లూరు లో పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ అంజయ్య,నాయకులు రంగు మహేష్,తదితరులు ఉన్నారు.

## నేడు ప్రజా వాణి రద్దు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు ఈనెల 20న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి(రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణిరద్దుచేస్తున్నట్లు కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు

# జగిత్యాల వార్త

## ఘనంగా అయ్యప్ప స్వాములచే అయ్యప్ప స్వామి పడి పూజ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో అంగడి బజార్ 26 మంది స్వాములు వారి వీరిలో నిరంతరంగా 18 రోజులు పడి పూజా కార్యక్రమం నిర్వహించుకుని శబరిమల అయ్యప్పస్వామి వారి దర్శనం చేసుకొని వచ్చిన అనంతరం ఆదివారం రోజు న చివరి అయ్యప్ప పడిపూజను ఘనంగా భక్తులకు కన్నుల విందుగా నిర్వహించారు ఈ అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో గురు స్వాములు మల్లేశం గురుస్వామి, శంకర్ గురుస్వామి, సత్తిరెడ్డి గురుస్వామి రాజన్న గురుస్వామి గౌతమ్ స్వామి ,26 మంది అయ్యప్పల మాలదారులచే ఆదివారం రోజు న నిర్వహించారు పడి పూజ అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదము మరియు భిక్ష కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంను ముఖ్యంగా లోక కళ్యాణ ఆర్థం అందరు బాగుండాలి అందులో మనం ఉండాలని సందేశాన్ని తెలియజేసి గురు స్వాములు ఆ శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని మనసారా ఆ అయ్యప్పస్వామిని వేడుకున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమం అనంతరం శబరిమల నుండి వచ్చిన అయ్యప్పస్వామి లకు వారి వారి మాతలచే ,గురుస్వాముల చే మాల విరమణ చేశారు విచ్చేసినటువంటి భక్తులు అయ్యప్పస్వామి వారి దర్శనం చేసుకుని ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధ్యాయుల క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టి ఎస్ టి యూ జగిత్యాల జిల్లా శాఖ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆదివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము, టి ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు, ఎం శ్రీనివాస్ రెడ్డి, పోచంపల్లి కొమురయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి లింగంపల్లి లచ్చయ్య,నాయకులు అల్లె పరమేశ్వర్, కటకం సురేందర్, రవి, సత్యనారాయణ, విజయ్, మహేందర్, సాయి, బి శ్రీధర్, దేవదాస్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప రెసిడెంట్స్ కాలనీ సొసైటీ ఏర్పాటు

**- అధ్యక్షులుగా వేణుగోపాల్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల అయ్యప్ప రెసిడెంట్స్ కాలనీ సొసైటీ ఏర్పాటు కోసం ఆదివారం కాలనీలో సమావేశం నిర్వహించారు.ప్రకాష్, వనమాల వెంకటేశ్వర్లు, పాద నరేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కాలనీ అభివృద్ధి దృష్ట్యా పలు అభివృద్ధి అంశాలను సమావేశంలో ప్రస్తావించి, కాలనీ భవిష్యత్ ప్రణాళిక రూపొందిస్తూ సొసైటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా వేణుగోపాల్ రెడ్డి,జనరల్ సెక్రటరీ సామల రవీందర్,కోశాధికారి టీ ప్రకాష్, గౌరవ సలహాదారు వెంకటేశ్వర్లు, నరేష్, ఉపాధ్యక్షులుగా విజయకుమార్,హరికృష్ణ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీగా రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా జలందర్, శ్రీనివాస్, రవీందర్, శంకర్ రావు, గౌరవ సలహాదారుగా వెంకటేశ్వర్లు ను ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ పాటశాల అభివృద్ధికి విరాళం అందించిన ఎన్ఆర్ఐ

మల్లాపూర్,(ప్రభాతవార్త):



మండలంలోని సాతారం లో ఎన్ ఆర్ ఐ డా,, గండ్ర విధ్యాధర్ రావు స్వంతగ్రామం మీద మమకారంతో సాతారం గ్రామాన్ని ఆదివారం సందర్శించి ,జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు, వి.యస్. జి అసిస్ట్ ఫౌండేషన్ ద్వారా సుమారు రెండు లక్షల రూపాయలతో టాయిలెట్స్ నిర్మాణం చేయించారు.అలాగే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత క్యాలెండర్లను ఆవిష్కరించి అందించి,పదవ తరగతి లో మెరిట్ సాధించిన విద్యార్థులకు రూ.10 వేలు నగదు బహుమతి అందించి, గ్రామస్తులతో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు , ప్రజలు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతి కోసం కృషి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



బీసీల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిడి విట్టల్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆదివారం రోజున ఆయన జిల్లా పర్యటనలో భాగంగా సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. బీసీలలో రిజర్వేషన్లు లేక విద్యార్థులు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, విద్య,వైద్య, ఉపాధి,రాజకీయ రంగాలలో బీసీలు ముందుం డాలని విఠల్ పిలుపునిచ్చారు.అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ.. బీసీలు అన్ని రంగాలలో రాణించటానికి న్యాయ బద్ధంగా తెలంగాణ రాష్ట్ర కమిటీ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించడంతో పాటు కళాశాలకు మొట్టమొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది సంయుక్తంగా విఠల్ ను శాలువాతో సత్కరించారు.

## రేచపల్లి లో స్పోర్ట్ మీట్

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండలం లో ని రేచపల్లి గ్రామము లో విజ్డియార్ ఎడ్యుకేషన్ పాలపిట్ట యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థుల కు క్రీడలు నిర్వహించారు వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంచారని గ్రామ ప్రజలు గ్రామ ప్రజా ప్రతినిధులు క్రీడలు నిర్వహించిన టీంనీ అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎడమల జయ లక్ష్మా,మనోహర్ రెడ్డి, రాజేశం , భూక్య సరళ ,లావణ్య గంగాధర్ రాథోడ్, తిరుపతి రెడ్డి,మోత్కూరు ప్రసాద్ ,ఇబ్రహీం, శ్రీను , నూతల సంజీవరెడ్డి ,లక్ష్మణ్ నాయక్ , కల్లూరు సంజీవ్ కల్లూరి రమేష్ ,ఆసాది రాజన్న,ఆసాది హరీష్ ,బేర మహేష్, భాస మల్లన్న , సతీష్, సుంకం వేణు, పడాల బుచ్చన్న, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా తెడ్డు శేఖర్

కథలాపూర్, ప్రభాతవార్త:



కథలపూర్ మండల కేంద్రానికి చెందిన తెడ్డు శేఖర్ ను ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమంలో భాగంగా కళా మండలి చైర్మన్ బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న నియమిస్తూ ఉత్తర్వులు జారీ సమక్షంలో నియమించిన... ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు దుమల చేశారు. ఈ సందర్భంగా నూతన నియమితులైన జిల్లా అధికార ప్రతినిధి తెడ్డు శేఖర్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలు పోరాటం ఒక ఎత్తు, ఈ 15 రోజులు పోరాటం మరో ఎత్తు అన్నారు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగ ఫలాలు, మానవ హక్కులు ఎస్సీ 59 కులాలకు అందరికీ అందాలనుకునే లక్ష్యంగా ముందుకు పోతున్నాం అన్నారు ఓసి, బీసీ, ఎస్టి, మైనారిటీ ప్రజలారా ఈ భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి మానవ హక్కుల అందరికీ సమానంగా అందాలని కోరుతున్నామన్నారు. 1000 గొంతులు, 100000 లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఆరెపల్లి మోహన్

ప్రభాతవార్త, ఇల్లంతకుంట:

మండలంలోని కందికట్కూరు గ్రామంలో ఇటీవల మరణించిన బిగ్గల్ల రమేష్ కుటుంబాన్ని మాజీ విప్ ఆరె పల్లి మోహన్ ఆదివారం పరామర్శించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సాను భూతిని తెలిపారు. రమేష్ మరణం కుటుంబ సభ్యులకు తీరనిలోటని పేర్కొన్నారు. మృతి చెందిన రమేష్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపతి, సంతోష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో గుర్తించి తొలగించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- నర్మాల, గోరంటాల గ్రామాలలో ఆకస్మిక తనిఖీ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



వ్యవసాయ యోగ్యం కాని భూములను క్షేత్ర స్థాయిలో గుర్తించి తొలగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం గంభీరావుపేట మండలం నర్మాల, గోరంటాలలో సర్వే కొనసాగు తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా గ్రామాల్లో సర్వే కొనసాగుతుండగా కలెక్టర్ రికార్డ్స్ పరిశీలించారు. రైతు భరోసా పథకం సాగు చేసే రైతులందరికీ అందుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యంకాని భూములను తొలగించాలని సూచించారు. రేషన్ కార్డుల కై పలువురు గ్రామస్తులు కలెక్టర్ ను కోరగా, త్వరలోనే ఇస్తామని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ భూపతి, రాజేందర్ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రజా వాణి రద్దు

కొడిమ్యాల, ప్రభాత వార్త:

కొడిమ్యాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 20 సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తహసీల్దార్ రమేష్ తెలిపారు. ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులందరు క్షేత్రస్థాయి పరిశీలనలో ఉండడం వలన ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కార్యాలయంనకు రావొద్దని విజ్ఞప్తి చేశారు.

# మెట్‌పల్లి వార్త



## ప్రభుత్వ విప్‌కు సన్మానం

కథలాపూర్ ప్రభాతవార్త:



కథలపూర్ మండలం తండ్రియాల గ్రామంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను ఆదివారం మండల ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్లు మర్యాద పూర్వకంగా కలిసి సాలువతో సన్మానించారు వారితో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడి వారి పరిస్థితులను స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు గోపిరి ధనుంజయ పులి హరి ప్రసాద్ మండల ఆర్ఎంపి, పిఎంపిలు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహాభావం

**సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు**

మెట్‌పల్లి ప్రభాతవార్త:



క్రీడలతో స్నేహాభావం పెంపొందడంతో పాటు,మానసిక ఉల్లాశం కలుగుతుందని మెట్పల్లి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరరావు అన్నారు. ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం క్రికెట్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. న్యాయవాదులు,న్యాయమూర్తులు క్రీడలు ఆడటం పట్ల మానసికంగా ఉత్సాహంగా కొనసాగుతారని, గెలుపు ఓటములు స్పోర్ట్స్ స్పిరిట్ గా తీసుకొని క్రీడాకారులు ఆడాలని కోరారు. న్యాయవాదులు ప్రాక్టీస్ లో బిజీగా ఉండటం వల్ల క్రీడలు ఆడటంతో మానసికంగా ఉల్లాసంగా ఉంటారని, బార్ ప్రెసిడెంట్ న్యాయమూర్తుల జట్ల మధ్య పోటీ జరుగగా ఫైనల్ మ్యాచ్ లో బార్ ప్రెసిడెంట్ జట్టు విజయం సాధించింది. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, ఒజ్జెల శ్రీనివాస్, సిహెచ్ ఆనంద్ గౌడ్, వెంకట నర్సయ్య, వద్దేపల్లి శ్రీనివాస్, పసునూరి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, తుల రాజేందర్, శంకర్ రెడ్డి, బార్ అసోసియేషన్ క్రీడాకారులు సభ్యులు పాల్గొన్నారు.

## జగ్గాసాగర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని జగ్గా సాగర్ గ్రామంలో రెనె అత్యవసర క్రిటికల్ కేర్ ఆసుపత్రి, చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి ఆధ్వ ర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిం చారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ అజయ్ కృష్ణ ఆధ్వర్యంలో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్స అవసరమగు వారికి తమ అస్పత్రి లో అతి తక్కువ ధరలకు చికిత్స నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అభిషేక్ రెడ్డి, రామకృష్ణ, వెంకటేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు బొగ గంగాధర్, పుల్ల జగన్ గౌడ్, కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి, రాజేష్ రెడ్డి, ముత్తన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరు ట్రాఫిక్‌రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జాతీయ రోడ్ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్,అంబేద్కర్ చౌరస్తా, నేతన్న చౌరస్తా , చంద్రంపేట,అంబేద్కర్ చౌరస్తా,గాంధీ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాలతో రోడ్డు ప్రమాదాలకు వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది అన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం వుందని. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి వాహనాలను నడపడం ఒక హీరోయిజంగా భావించవద్దన్నారు .అలసత్వం వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చు అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన ద్వీచక్రవాహనదారులు మరణించడం జరుగుతుందన్నారు . ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు.ఈ ర్యాలీలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, వీరప్రసాద్, ఆర్.ఐ రమేష్, ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది,బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి భాద్యత

ప్రభాతవార్త, ఇల్లంతకుంట:



వాహనాలు నడిపేటప్పుడు తగు తీసుకోవాలని స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఆదివారం ఇల్లంతకుంట పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడుపాలని సూచించారు.అతి వేగంగా మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదని,మైనర్లకు బైకులు ఇవ్వకూడదు అని,ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి భాద్యత అన్నారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు పట్టాలు లేవు

**- రైతు బంధు కోసం రాబంధుల్లా మారారు**

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి,జనవరి 19,ప్రభాతవార్త:



అర్హులైన రైతులకు పట్టాలు లేవు,రైతు బంధు కోసం రాబంధుల్లా మారారు.అక్రమ పట్టాల వెనుక సూత్రధారి కేటీఆర్,అప్పటి కలెక్టర్ పాత్రదారి అని దేశాయి పల్లె లో 150 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైంది అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ ఆరోపించారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండలం దేశాయి పల్లె గ్రామ శివారులో సారంపల్లి రెవెన్యూ పరిధిలోని 338 సర్వేనెంబర్ లో 150 ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని స్థానిక రైతులతో కలిసి మండల కాంగ్రెస్ నేతలు పరిశీలించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ అక్రమ పట్టాలు చేసుకొని కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని బిఆర్ఎస్ నాయకులు కొల్లగొట్టారని అన్నారు.550ఎకరాల భూమిలో 220 ఎకరాల భూమి పారెస్ట్ అధికారులు తీసుకుంటే,60 ఎకరాలు రైతులు సాగు చేసుకుంటే, మిగతా మిగులు భూమి కబ్జా పాలు అయిందని అన్నారు.ఏండ్ల కాలం నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు లేవు,మిగితా వాళ్లకు పట్టాలు ఎలా వచ్చాయి అని ప్రశ్నించారు.తన అనుమాయిలకు వందల ఎకరాలు అప్పజెప్పడానికి అప్పటి కలెక్టర్ కు కేటీఆర్ ఆదేశాలు ఇచ్చిందు అని అన్నారు.భూమిలో కాస్తుకు లేకున్నా పట్టా పాస్ బుక్కుల్లు ఎట్లిస్తరు,రైతుబంధు ఎలా వస్తుందని అన్నారు.రైతు బంధు పేరిట ఎంత దోపిడీ జరిగిందో తెలియడానికి ఇదొక ఉదాహరణ అని అన్నారు. రైతు బంధు కక్కించాలని రైతులకు అండగా ఉండేందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం అని తెలిపారు. గుట్టలు,పుట్టలకు రైతు బంధు ఇచ్చింది మీరు,ఇలా చేశారు కాబట్టే పక్కకు పెట్టీ ప్రజలు మార్పు కోరుకున్నారు అని అన్నారు. సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇప్పించే విదంగా,బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,కెకె మహేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, సహకారం తో సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు గుగ్గిల శ్రీకాంత్,భైరనేని రాము,పొన్నం లక్ష్మణ్,జూపల్లి రాజేశ్వరరావు,మునిగల రాజు,చెన్నమనేని ప్రశాంత్, అంకారపు మహేష్,గుగ్గిల భరత్,మిరల శ్రీనివాస్ యాదవ్,మల్లేశం యాదవ్,ఎడ్ల తిరుపతి,గట్టు రాజిరెడ్డి,గట్టు లింగారెడ్డి,రైతులు, కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని మాదిగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గత 30 ఏళ్లు కొట్లాడి సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న వర్గీకరణ మాదిగ ల హక్కు అన్నారు. వర్గీకరణ ద్వారానే ఎస్సీ ఉపకులాలకు లబ్ధి చేకూరుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిండు అసెంబ్లీలో మాదిగ, ఉపకులాలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## వినియోగదారుల నమ్మకంమే నాణ్యమైన వస్తువుల అమ్మకం

**సినీ నటుడు కోటేశ్వర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



వినియోగదారుల నమ్మకంమే నాణ్యమైన వస్తువులు అమ్మకం అని సినీ నటుడు కోటేశ్వర అన్నారు. తిరుమల ఎలక్ట్రానిక్స్ 37వ వార్షికోత్సవం పూర్తయిన సందర్భంగా వినియోదారులకు బంపర్ డ్రా బహుమతులను అందజేశారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా సిరిసిల్ల తిరుమల ఎలక్ట్రానిక్స్ వారు నిర్వహించే లక్కీ డ్రా ఆదివారం నిర్వహించారు. డ్రాలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు. తిరుమల ఎలక్ట్రానిక్స్ లో ప్రతి ఐదువేల వస్తువుల కొనుగోలు పై ఒక కూపన్ అందజేశారు. బంపర్ ప్రైస్ గా రాయల్ ఎన్ఫీల్డ్ , ప్రథమ బహుమతి సాంసంగ్ డబుల్ డోరి ఫ్రిడ్జ్, ద్వితీయ బహుమతిగా సాంసంగ్ సింగల్ డోర్ ఫ్రిడ్జ్, మూడవ బహుమతిగా మైక్రో ఓవెన్, నాలుగో బహుమతిగా పదిమందికి మిక్సర్ గ్రైండర్, ఐదవ బహుమతిగా పదిమందికి బెడ్ షీట్స్, ఆరో బహుమతిగా పదిమందికి నాన్ స్టిక్స్ డ్రా తీసి కస్టమర్లకు అందించారు. బంపర్ డ్రా బహుమతి తంగళ్ళపల్లి నివాసి చందర్ డ్రాలో బహుమతి పొందారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఎలక్ట్రానిక్స్ అధినేత పోకల సుధాకర్, పొకల సుమన్, రంగినేని ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు, బజాజ్ ఫైనాన్స్ ఆర్ఎస్ఎం దుర్గాప్రసాద్, సాంసంగ్ డిస్ట్రిబ్యూటర్ కోటగిరి శ్రీనివాస్, సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

**గంభీరావుపేటలో పోలీస్ సిబ్బంది బైక్ ర్యాలీ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



హెల్మెట్ ధరించి ప్రతి ఒక్కరూ వాహనాలు నడపాలని ఎస్సై శ్రీకాంత్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారము గంభీరావుపేట మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలు నడిపేటపుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ మాట్లాడకూడదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం ద్వారా కలిగే అనర్ధాలను వివరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన పక్షంలో తల్లిదండ్రులపై కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. బైక్ ర్యాలీలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ప్రభాతవార్త, ఇల్లంతకుంట:



సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలను విజయవంతం చేయాలనీ జిల్లా కార్య వర్గ సభ్యులు నర్సయ్య పేర్కొన్నారు. మండల కేంద్రములో మహా సభల కర పత్రం ఆవిష్కరించారు. ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగనున్నాయని, 25 న బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు, భూమిలేని నిరుపేదల సమస్యలు, కార్మిక హక్కులు, చట్టాల రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, భూమిలేని నిరుపేదలందరికీ సంవత్సరానికి 12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐఎం జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ నిరంతరం పేదలు కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ అన్నారు.ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని, విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు. రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సావన పెల్లి రాములు, మంద అనిల్ కుమార్, గరిగె రవి, మచ్చ స్వామి , శ్రీశైలం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

తంగళ్ళపల్లి,జనవరి 19, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డి పల్లి గ్రామంలో గ్రామస్తులు గ్రామ దేవత పోచమ్మకు ప్రజలు బోనమెత్తారు.ఆదివారం గ్రామంలో ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాన్ని ఎత్తుకొని ఆలయానికి ర్యాలీగా తరలి వెళ్లారు.బైండ్ల వారి ఆట,పాటలతో శివసత్తులు శిగం ఊగుతూ,యువకులు నృత్యాలు చేస్తూ ఆలయానికి వెళ్లి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేద్దాం

## సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కలిసికట్టు గా కృషి చేయాలని శాతవాహన అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ(సుడా )చైర్మన్ కోమటిరెడ్డి నరేం దర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలో ని సప్తగిరి కాలనీలో మస్జిదే రహమానియాలో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి సౌజన్యంతో ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రత్యక్ష పరోక్ష సహకారంలో భాగంగా ఇలాంటి ఉచిత మెగా వైద్య నిర్వహించడం అభినందనీయమన్నారు. నిష్ణాతులు గల డాక్టర్ల బృందం ఈ వైద్య శిబిరంలో ఉచితంగా పేదలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి తోడ్పడున్నదించడం విశేషమన్నారు. ప్రజాహితం కోసం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆల్ బీసీ మైనారిటీస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. కాగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, తాజుద్దీన్, శ్రీకాంత్, సుకురద్దీన్, శంకర్, మజీద్, మాజిబ్, జ్యోతి రెడ్డి, ఖాజామియా, నాసిరద్దీన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభల జయప్రదంకై 2కే రన్

### 25న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండ

### సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్)సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని 25న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. ఆదివారం మహాసభలు జయప్రదం కావాలని కాంక్షిస్తూ కరీంనగర్ గీత భవన్ చౌరస్తా నుండి కమాన్ చౌరస్తా వరకు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, కూలీలు, వృత్తిదారులు, ఉద్యోగులు, కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ సిపిఎం అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ అని తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని, వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని, విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందన్నారు. ఉపాధి హామీని పట్టణాలకు విస్తరించాలన్నారు. ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొదలైన సంక్షేమ పథకాల్లో నిజమైన పేదలని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డులు, రేషన్ కార్డులు ప్రతిపాదికగా తీసుకుంటే అవి లేనివారికి అన్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏడో గ్యారెంటీ అయినా ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ అనే అంశాలు కాంగ్రెస్ ఏడాది పాలనలో కానరావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే ఎవరినైనా ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. గత సర్కార్ బాటలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రయాణిస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. రాష్ట్ర నాలుగో మహాసభ నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు ఒక దిక్సూచిగా దిశా నిర్దేశం చేసే విధంగా ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి ప్రజల పక్షాన రాజీలేని నికరమైన పోరాటాలు చేస్తుందన్నారు. ఈ మహా సభలను జయప్రదం చేయాలని ప్రజలకు, పార్టీ శ్రేణులకు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గిట్ల ముకుంద రెడ్డి, జి. బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యుడు ఎడ్ల రమేష్, జి రాజేశం, డి. నరేష్ పటేల్, కోనేటి నాగరాణి, నాయకుడు తిప్పారపు సురేష్, జి తిరుపతి నాయక్, గజ్జల శ్రీకాంత్, కాంపల్లి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శంకరపట్నం, ప్రభాతవార్త:** శంకరపట్నం మండల కేం ద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19992000 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు తలపించే విధంగా జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా స్కూలు గ్రౌండ్‌లో కాలం గడిపారు. పదో తరగతి పాసై 25 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాల మహానాడు జాతీయ అధ్యక్షుడిని అరెస్టు చేయాలి



**శంకరపట్నం, ప్రభాతవార్త :** మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పశువుల రామ్మూర్తి వెంటనే అరెస్టు చేయాలని ఆదివారం మండల పోలీస్ స్టేషన్లో సుధాకర్ ఏఎస్ఐ కి ఎమ్మార్పీస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాట్లాడుతూ గత జనవరి 17 నాడు గోదావరిఖనిలో జరిగిన మాల మహానాడు సభలో మా నాయకుడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను కొట్టి చంపేస్తానని నిండు సభలో మాట్లాడిన మాటలపై ఖండిస్తూ వెంటనే అరెస్టు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కోడూరు మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కలకోట సమ్మయ్య మాదిగ డప్పు కళాకారుల అధ్యక్షుడు చెల్లూరు రాజేందర్ సీనియర్ నాయకులు రామగిరి రాములు మండల సీనియర్ నాయకులు చల్లూరి రాజకుమార్ కార్యవర్గ సభ్యులు మోరే రాకేష్ మోరే పౌల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక ఐక్య పోరాటలతోనే మద్దతు ధరలను సాదిద్దం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ ముకుందల మిశ్ర భవన్ లో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక కర్షక మైత్రి దినోత్సవం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ప్నున్న రవి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిలుకూరి వాసుదేవా రెడ్డి మాట్లాడుతూ 1982 జనవరి 19 సాధారణ సమ్మె సాధించిన అతిగొప్ప విజయం "కార్మికుల, కర్షకులు ఐక్యత" అని చెప్పవచ్చున్నారు. ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీలు ఒక ప్రకటనను విడుదల చేస్తూ "కార్మిక వర్గం రైతులకు కనీస మద్దతు ధరలు కావాలని, వ్యవసాయ కార్మికులకు గౌరవప్రదమైన వేతనాలు చెల్లించాలని, ఆహారధాన్యాలను, ఇతర నిత్యావసర వస్తువులను ప్రజలకు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తుందని తెలుసుకుని మేమంతా సంతోషిస్తున్నామని చెప్పారు. ఈ విజ్ఞప్తిపై డెమొక్రటిక్ సోషలిస్ట్ పార్టీ, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్.ఎస్.పి.), ఫార్వర్డ్ బ్లాక్, సి.పి.ఐ., జనతా, బి.జె.పి. సి.పి.ఐ.యం., లోక్ దళ్, జనతవదల్ పార్టీలు సంతకాలు చేశాయన్నారు ఈ సమ్మెకు 13 యువజన, విద్యార్థి సంఘాలు మద్దతును ప్రకటించాయని, రైతులు, వ్యవసాయ కార్మికుల అత్యవసర సమస్యలతో కార్మిక వర్గం తమ డిమాండ్లను జోడించడం ద్వారా పెట్టుబడిదారులు, భూస్వాముల పాలనలో అతి నికృష్ణ పరిస్థితులలో ఉంటున్న ప్రజలను ఐక్యం చేయడానికి కార్మిక యూనియన్లు చొరవ తీసుకున్నాయని తెలిపారు. నాటి సాధారణ సమ్మె సందర్భంలో ప్రభుత్వాలు తీసుకున్న అణిచివేత, దాడుల సందర్భంగా 10మంది అమరులైనట్లు చెప్పరు. అది ప్రజల్లో కోపాజ్ఞులను రేకెత్తించిందన్నారు. కార్మికులు, గ్రామీణ శ్రామికుల మధ్య ఐక్యత పటిష్టమయ్యేందుకు దారితీసిందన్నారు. చనిపోయిన వారిలో పేద వ్యవసాయ కార్మికులూ ఉన్నారన్నారు వారంతా వీదుల్లోకి వచ్చి శ్రామిక వర్గంతో కలిసి పోరాటం ద్వారా అనేక హక్కులు వచ్చాయయని, కొనసాగించాలని కోరారు. ది।గిగీ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ఈ సాధారణ సమ్మెకు ముందే తమిళనాడులో ఉన్న ఆలిండియా అన్నా డి.ఎం.కె. ప్రభుత్వం వేలాది మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టిందన్నారు. సమ్మె రోజున నాగపట్నం జిల్లాలో ముగ్గురు వ్యవసాయ కార్మికులను చంపిందన్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా పోరాడుతున్న ప్రజలపై ప్రభుత్వాలు విషమదాడులు చేశాయన్నారు ఈ దాడులు, ఐక్యపోరాటాల పర్యవసానంగా తమిళనాడులో సి.ఐ.టి.యు. యూనియన్లు ప్రతి కార్మికుడి నుండి ఒక రూపాయి చొప్పున చందాలను సేకరించి అమరులైన వ్యవసాయ కార్మిక కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశాయయని చెప్పారు. సాధారణ సమ్మె జరిగిన నాలుగు నెలల తరువాత జరిగిన తమిళనాడు సి.ఐ.టి.యు. రాష్ట్ర మహాసభలో కార్మిక, కర్షక ఐక్య, పోరాటాలపై తీవ్ర చర్చ జరిగిందన్నారు. మహాసభ చర్చల పర్యవసానంగా "రైతు సౌహార్ధ నిధి" ఏర్పాటు చేయాలని, దీనికోసం ప్రతి సి.ఐ.టి.యు సభ్యుడు చందాగా ఒక్కరూపాయి ఇవ్వాలని నిర్ణయించబడిందన్నారు. ఈ నిధి నుండి ప్రతి సంవత్సరం జనవరి 19న రైతు, వ్యవసాయ కార్మిక, సంఘాలకు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య ఉద్యమాలలో అమరులయ్యే వారి గౌరవార్థం ప్రతి సంవత్సరం జనవరి 19 రోజును అమరుల దినంగా (మార్టియార్స్ డే) నిర్వహించాలని నిర్ణయించబడిందన్నారు. తద్వారా పటిష్టమైన ఉద్యమ నిర్మాణానికి తోడ్పడుతుందన్నారు. తమిళనాడులో మొదటి సంవత్సరం ఈ నిధికి రూ. 40 వేలు రాగా 201516లో రూ.3.50 లక్షలు సేకరించారన్నారు. మూడు నూతన రైతు చట్టాల రద్దు పోరాటంలో ఆర్థిక సహాయం ఉన్నదని తెలియచేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల రాజు మాట్లాడుతూ ఈ రోజు కేవలం వ్యవసాయ కార్మికులు పేద రైతులే కాక గ్రామాల్లో ఉన్న వృత్తిదార్లు కూడా తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. అవి రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. కొనసాగుతున్న రైతుల ఆత్మహత్యలు పెట్టుబడుదారులు, భూస్వాముల ప్రభుత్వాల వైఫల్యానికి చిహ్నాలుగా నేడు మనముందున్నాయన్నారు..43 సంవత్సరాల క్రితం జరిగిన చారిత్రక సమ్మె, జనవరి 19న పట్టణ, గ్రామీణ శ్రామికుల అమరత్వం రెండూ కలిసి కార్మిక, కర్షక ఐక్యపోరాటాల నిర్మాణ ఆవశ్యకతను మరోసారి జ్ఞప్తికి తెస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, సిఐటియు నాయకుడు కాంపల్లి పోచయ్య, రాజమణి ,కవ్వంపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ కలెక్టరేట్లో సోమవారం (20.01.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి(రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లాలోని అధికారులు అందరూ క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణిరద్దుచేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.



# కరీంనగర్ వార్త

## కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్

# 24వ వార్షికోత్సవ వేడుకలు

**సమస్యలున్న తీర్చేందుకు కృషి చేస్తాం**

**సముద్రం గండి ప్రాంతంను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: సముద్రం గండి ప్రాంతానికి చాలా గొప్ప చరిత్ర ఉందని రాష్ట్ర రవాణా శాఖ, బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ నియోజకవర్గం ప్రాంతంలోని సముద్రం గండి ప్రాంతంలో కరీంనగర్ కాశ్మీర్ గడ్డ ( ఉమెన్స్ కాలేజ్) వాకర్స్ అసోసియేషన్ 24 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మేయర్ సునీల్ రావు అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ దివంగత నేత మాజీ మంత్రి ఎమ్మెస్సార్ కాలం నుండే విజయవంతంగా కొనసాగుతుందని గుర్తు చేశారు. ఆనాడు మాజీ మంత్రి ఎమ్మెస్సార్ స్ఫూర్తితోనే నేటికీ ప్రతి రోజు ఉమెన్స్ కాలేజీలో వాకింగ్ చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. మార్నింగ్ మానిటరింగ్ డ్యూటీ ప్రతి ఒక్కరు చేస్తేనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరిని దేవుడు చల్లగ చూడాలని వేడుకున్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఎలాంటి సమస్యలు ఉన్న తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ 24 వ వార్షికోత్సవం జరపాలని గుర్తు చేయగానే సముద్రం గండి ప్రాంతాన్ని ఎంపిక చేసి



మిమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించడం జరిగిందన్నారు. నా ఆహ్వానం మేరకు వచ్చిన ప్రతి ఒక్క వాకర్ అసోసియేషన్ సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సముద్రం గండి ప్రాంతం స్వచ్ఛమైన వాతావరణంతో కూడిన ప్రదేశం అన్నారు. ఈ ప్రాంతంలో చుట్టు పాపన్న గుట్టలు చెట్లతో కూడిన వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. గుట్టల ప్రాంతంలోనే సర్వాయి పాపన్న కోటతో పాటు ఎల్లమ్మ దేవాలయం, చక్కటి గిరిజన తండాలతో స్వచ్ఛమైన వాతావరణం ఉందన్నారు. కుటుంబ సభ్యులతో ఈ ప్రాంతానికి వచ్చి సేద తీరవచ్చని తెలిపారు. సముద్రం గండి ప్రాంతం పాపన్న గుట్టలను 10 కోట్లతో గొప్ప పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే పర్యటక శాఖ ద్వారా అధికారుల బృంధం వచ్చి తగిన అంచనాలను రూపొందించేందుకు ప్రణాళిక వేయడం జరుగుతుందని తెలిపారు. సర్వాయి పాపన్న కోటతో పాటు గుట్టల ప్రాంతం అంతా గొప్ప పర్యటక క్షేత్రంగా మారబోతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. వచ్చే కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్



25వ వార్షికోత్సవ వేడుకలను ఇంకా ఘనంగా నిర్వహించేందుకు తగిన బాధ్యతలు చేపడుతామని మంత్రి తెలిపారు.అనంతరం మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ఇంత చక్కటి వాతావరణంలో కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలు ఏర్పాటు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి రోజు ఉదయం మనమంతా వాకింగ్ చేస్తూ ఆరోగ్యం కాపాడుకుంటే కుల మతాలకు అతీతంగా కష్ట సుఖాలను పంచుకోవడం చాలా ఆనందదాయకం అన్నారు. వచ్చే సిల్వర్ జూబ్లీ వేడుకలను కూడ మంత్రి సహాకారంతో ఇంకా ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ కు చాలా విశిష్టత ఉందన్నారు.మాజీ మంత్రి దివంగత నేత ఎమ్మెస్సార్ అక్కడ వాకర్స్ అసోసియేషన్ ప్రారంభించడం జరిగిందన్నారు.అదే అనావాయితీని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనసాగించడం జరుగుతుందని కొనియాడారు. గత 24 సంవత్సరాలుగా వాకర్స్ అసోసియేషన్ విజయవంతంగా సాగుతుందని తెలిపారు. అదే స్ఫూర్తితో వాకర్స్ అసోసియేషన్ మంత్రి పొన్నం ప్రభాకర్ సహాకారంతో ముందుకు కొనసాగాలని కోరారు. ఇంత మంచి వాతావరణంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం పట్ల వాకర్స్ అసోసియేషన్ సభ్యుల తరుపున మరో సారి మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపధ్యక్షుడు, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలి

## మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలని బిఆర్ఎస్ కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. ఆదివారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి సాయిరాం గార్డెన్ లో మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షుడు రావుల రమేష్



ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామక్రిష్ణ రావు తో కలిసి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ తెలంగాణ పార్టీ ఏది అంటే ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ జెండానే చూపిస్తారని,దేవుడులాంటి కేసీఆర్ ను దూరం చేసుకొని దయ్యం లాంటి రేవంత్ రెడ్డి తెచ్చుకున్నమని ప్రజలంతా బాధపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర గ్యారెంటీ అమలు చేసి ఆరు గ్యారెంటీలు అమలు అయ్యాయని ప్రజలందరినీ మభ్యపెడుతున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెంతారు. 119 నియోజకవర్గంలో అత్యంత అవినీతిపరుడులో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ 2వ స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన సర్వే రిపోర్ట్ లో తేలిందన్నారు. షాడో ఎమ్మెల్యే తో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ వసూళ్లకు ఎమ్మెల్యే పాల్పడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుల నుండి సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి గా బిఆర్ఎస్ నేతలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామస్థాయిలో నుండి రాష్ట్రస్థాయి వరకు బలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, నాయిని వెంకట్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం,కరీంనగర్ లోని హనుమాన్ నగర్, వడ్డెర బస్తీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆయా ప్రాంతంలోని ప్రజలు భారీగా తరలివచ్చి ఉచిత వైద్యసేవలనువినియోగించుకున్నారు . ఈ శిబిరంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు, డాక్టర్ ఎల్. శేషశైలజ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా జనరల్ ఫిజీషియన్ స్వాతి, పిల్లల వైద్య నిపుణులు కేసప్త ఋషి,డాక్టర్ లికిత ఎంఎస్ ఈఎన్టీ,ఆస్మా బేగం ,తోట ప్రమోద్,చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ రమేష్,అస్మా అంజుమన్ లతోపాటు డాక్టర్ల సహాయక బృందం కూడా ఈ క్యాంప్ లో వైద్య సేవలు అందించారు . ఉచిత వైద్య శిబిరంలో భాగంగా రక్త పరీక్షలు నిర్వహించి, మధుమేహం ఉన్నవారికి మందులు పంపిణీ



చేశారు . రక్త నమూనా సేకరించకుండానే హిమోగ్లోబిన్ పరిణామములు తెలియజేసే ఒక కొత్త పరికారము ద్వారా వివరాలు తెలియజేయడంతోపాటు, బస్తీలో అనారోగ్యంతో బాధపడుతున్న 128 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించి వారందరికీ మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలను ఉద్దేశించి డాక్టర్ ఎల్.శేషా శైలజ మాట్లాడారు. ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ కనబరచకుండా, తగిన జాగ్రత్తలుపాటించాలన్నారు. వైద్యుల సలహాలు సూచనల మేరకు జీవితాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఇంటి పరిసరాలతో పాటు బస్తీ ప్రాంతాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ శిబిరంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బాధ్యుడు డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు , దావులూరి మురళీధర్ ,మాధవ సేవ సమితి అధ్యక్షుడు ఎల్లంకి హనుమంతరావు , కార్యదర్శి జి మహేశ్వర్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ , సభ్యుడు ఎన్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా వేములవాడ టౌన్ లో బైక్ ర్యాలీ

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా వేములవాడ టౌన్ లో బైక్ ర్యాలీ



నిర్వహించారు. ఈసందర్భంగా వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీర ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ మాట్లాడకూడదని, అదే విధంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు.

## ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ



విప్ బీర్ల ఐలయ్య సతీమణి అనిత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు. తరువాత అర్చక స్వాములు, వేద పండితులు నాగిరెడ్డి మండపంలో వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు

### -- వట్టెంలా నుంచి ఫాజుల్ నగర్ వరకు బైక్ ర్యాలీ

### నిర్వహించిన పోలీసులు

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో వట్టెంలా గ్రామం నుండి ఫాజుల్ నగర్ గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ద్విచక్ర వాహన దారుల కు హెల్మెట్ మీద అవగాహన కల్పించటం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపారు. ఈ కార్యక్రమంను రూరల్ సిఐ శ్రీనివాస్ ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ద్విచక్ర వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రతి ఒక్క వాహనదారుడు రహదారి భద్రత మీద అవగాహన కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దు అని, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మీకోసం మీ కుటుంబం ఎదురుచూస్తుంది కాబట్టి వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహిస్తూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రంగు వెంకటేష్ గౌడ్, గ్రామస్తులు, వాహనదారులు రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత వారోత్సవాలు

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండల కేంద్రంలో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజన్న



సిరిసిల్ల అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం బోయినిపల్లి అంబేద్కర్ చౌరస్తా నుండి ఆనంద్ విద్యానికేతన్ స్కూల్ వరకు బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో హెల్మెట్ తప్పకుండా ధరించాలని, రోడ్డు ప్రమాదాల నుండి తమ ప్రాణాలను కాపాడుకోవాలని మండల ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ అన్నారు.

## గ్రామాల అభివృద్ధే ఆయన ధ్యేయం

### -- వెన్నెల రమణా రెడ్డి

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

ఇటీవల జరిగిన ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే



ప్రక్రియలో భాగంగా మేడిపల్లి సత్యం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని బోయినిపల్లి మండల అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి పేర్కొన్నారు. బోయినిపల్లి మండల కేంద్రంలో గల 23 గ్రామాలకు గాను సిసి రోడ్ల మంజూరు కొరకై రెండు కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బోయినపల్లి మండల అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ బస్టాండ్ వద్ద ఆదివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థుల వివరాల ప్రకారం.... ఘన్ముకుల గ్రామానికి చెందిన గాజుల పోచయ్య తన ద్విచక్ర వాహనం పై వీణవంకకు వస్తుండగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోతుల అజయ్ వీణవంక నుండి రెడ్డిపల్లి వస్తున్న క్రమంలో ఆ వాహనాలు ఢీకొన్న సంఘటనలో పోతుల అజయ్ కి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునికి సన్మానం

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వేములవాడ అర్బన్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ను గుర్రం వానిపల్లి గ్రామస్తులు తమ గ్రామానికి ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంది సుమన్ రెడ్డి, కొలనూరి సంజీవ రెడ్డి, జలా లక్ష్మ, గుర్రం ప్రభాకర్ రెడ్డి, తధాకమద్ది రమణారెడ్డి, పల్లె నర్సింహరెడ్డి, జంగిటి శ్రీనివాస్, ముడికే పర్శరాములు, నర్సింగోజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## సిఎం రేవంత్ రెడ్డి పై ఎర్రబెల్లి సంపత్ రావు చేసిన ఆరోపణలు ఖండిస్తున్నాం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ రాష్ట్రం శాసనసభ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పక్షాన పర్యటించి ప్రచారం చేయడం జరిగింది. ఆ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సహకారంతో అభివృద్ధి దశలో పోతుందని ఢిల్లీ ప్రజలతో మాట్లాడడం జరిగింది. దీనిని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు తప్పుడు ఆరోపణలతో ప్రకటన ఇవ్వడాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఖండించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మాట తప్పని పార్టీ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలతో ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చి గత ప్రభుత్వం చేసిన లోటును సవరిస్తూ ఆరు గ్యారంటీలతో ముందుకు తీసుకు పోతున్నారు. దేశంలో బిజెపి పార్టీ తప్పుడు హామీలతో ఉదాహరణకు ప్రజల అకౌంట్లో బ్లాక్ మనీ వేస్తానని చెప్పింది వాస్తవం కాదా అని, బిజెపి ఉపాధ్యక్షులు చేసిన తప్పుడు ఆరోపణ ఖండిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు ప్రకటనలో పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

గత 37 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు అదే పాఠశాలలో కలుసుకొని తన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 - 88 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలు వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాటి వింతలు, విశేషాలు ఆడిన ఆటలు, పాడిన పాటలు, చిలిపి చేష్టలు నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువులు రామనాథం, విఠల్ రావు, సత్తయ్య, బొందయ్య, బషీరోద్దీన్ గురువులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ సదానందం లను ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 250 మంది విద్యార్థులకు ప్లేట్లు బహూకరించారు. ఈ కార్యక్రమంలో గురువులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో కార్మికులకు రక్షణ కరువు

### ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో కార్మికులకు రక్షణ కరువయ్యిందని, కేవలం ఉత్పత్తే ధ్యేయంగా యాజమాన్యం ముందుకు సాగుతుందని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు ఆరోపించారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. ఓసిపి 5లో ట్రెనింగ్ లేని ఆపరేటర్‌లతో వాల్వోలను నడిపించి ప్రమాదానికి ఓసిపి 5 అధికారులు కారణమయ్యారని వారు ఆరోపించారు. అదేవిధంగా టెక్నిషియన్స్ లేకుండా మజ్దూర్‌లతో పనులు చేయించుతున్నారని, వారు ప్రమాదాలకు గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని వారు ఓసిపి 5 యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఓసిపి 5లో అధికారుల నిర్వాకం వల్ల శనివారం జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడని, ఓసిపి 5 యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని వారు ఆరోపించారు. ఓసిపి 5 యాజమాన్యం కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘంకు ప్రాధాన్యత ఇవ్వకుండా, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలలో కార్మికుల భద్రతపై తీసుకున్న నిర్ణయాలను అమలు చేయకుండా ఇతర యూనియన్ లతో చెట్టాపట్టాలేసుకుంటూ ప్రమాదాలకు కారకులవుతున్నారని వారు ఆరోపించారు. ఓసిపి 5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలను బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఓసిపి 5 యాజమాన్యంపై సింగరేణి ఉన్నాతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ 1లో కార్మిక కుటుంబాలకు మురికి నీటిని సరఫరా చేస్తున్నారని, కార్మిక వర్గం కష్టపడి సంస్థకు కోట్లాది రూపాయలు లాభాలు తీసుకవస్తే కార్మిక కుటుంబాలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడంలో ఆర్జీ 1 యాజమాన్యం వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. కొద్ది రోజుల్లో వేసవి కాలం వచ్చిందంటే ఇంకా ఇబ్బందులకు గురవుతారని, వెంటనే ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నీటిని సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కంపెనీ క్వార్టర్స్‌ను రిపేర్ కోసం కార్మికులు దరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి సమయం తీసుకుంటూ మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. అదేవిధంగా యూనియన్‌కు మెంబర్ షిప్ కార్యక్రమంలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, గుర్రం ప్రభుదాస్, గండి ప్రసాద్, ఉదయభాను, మాదిరెడ్డి శ్రీధర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, దొంత సాయన్న, కే.శ్రీనివాస రావు, బలుసు రవి, చెప్యాల భాస్కర్,ఆకునురి శంకరయ్య, గొడిశెల నరేశ్, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్, కలవేణి రాజేష్, ఏగోలపు శంకరయ్య, కొప్పుల లింగయ్య, నంది నరేష్, సదా మల్లేష్, ఆకుల సురేష్, ఊరడి అంజయ్య, బి.కనకయ్య, జే.దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

### -చదువు నిమిత్తం రూ.30వేల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 40వ డివిజన్ గాంధీనగర్‌లో నివాసముండే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బండారి సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి పిల్లల చదువుకు అండగా ఉంటానని విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, ఎన్ఐఆర్ వ్యాల్ల హరీష్ రెడ్డి ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ విదా సంవత్సరం వాళ్ల చదువు నిమిత్తం 30వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 40వ డివిజన్ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి చేతుల మీదుగా మృతుడు బండారి సంతోష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు భరోసానిస్తూ, వెంటనే స్పందిస్తూ, ఎంతటి సాయన్నైన చేయడానికి ముందుకు వస్తున్న విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ 40వ డివిజన్ ఇన్‌చార్జ్ సిగిరి తిరుపతి, ఫౌండేషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అదేవిధంగా కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఉచిత అల్పాహారం పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అదివారం రోగుల వెంట ఉండే బంధువులకు ఉచితంగా అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి కోఆర్డినేటర్ నూక రమేష్ మాట్లాడుతూ ప్రతి నెల 19వ తేదీన ఉచితంగా అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి నెల మొదటి ఆదివారం నిరుపేదల ఇంటికి వెళ్లి అమృత కలషాలు (నిత్యవసర సరుకులు) అందజేస్తున్నట్లు వెల్లడిరచారు. నిరుపేదలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి ప్రతినిధులు లక్ష్మీనారాయణ, కిష్టయ్య, విజయ, రజిత పాల్గొన్నారు.

## సందేశాత్మక లఘు చిత్రాలు అవసరం

### - గోదావరిఖని ఎసిపి మడత రమేష్
### - సదా మీ సేవలో షార్ట్ ఫిల్మ్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సమాజంలో మార్పునకు సందేశాత్మక లఘు చిత్రాలు అవసరమని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అన్నారు. పల్లవి చరణం మీడియా క్రియేషన్ బ్యానర్‌పై రామగుండంకు చెందిన డ్కెరెక్టర్ మొదుంపల్లి రామస్వామి ఆధ్వర్యంలో నిర్మించిన సదా మీ సేవలో షార్ట్ ఫిలీంను గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి నిచ్చే సందేశాత్మక చిత్రాలను నిర్మించడం అభినందనీయమని కొననియాడారు. డెరెక్టర్ మోదుంపల్లి రామస్వామిని వారి చిత్ర బృందాల్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ కంది నాగరాజు, శ్రీలత, రామలింగం, భూమయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



స్థానిక పరశురామ్ నగర్‌లో నివాసముంటున్న దాసరి నర్సయ్య ఇటీవల అనారోగ్యముతో కన్నుమూయగా... తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధప డుతున్న వారి కుటుంబానికి పి ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఆదివారం రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పెంద్రు డిలైట్, ఉపాధ్యక్షులు పెంద్రు ప్రజ్వల, ప్రధాన కార్యదర్శి మారం రాజ్ కుమార్, కోశాధికారి పెంద్రు జీవన్, స్వచ్ఛంద కార్యకర్తలు సుజాత, రాజమణి, ప్రసన్న, సుమంత్, రమేష్, శ్యామ్, మోజేస్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు...

# పెద్దపల్లి వార్త

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తాం

### - బిజెపి అధ్యక్షుడు కందుల శ్రీనివాస్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నుండి సర్పంచ్ , ఎంపీటీసీ లను గెలిపించుకొని విజయం సాధిస్తామని సుల్తానాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ఏర్పాటుచేసిన మన్ కి బాత్ కార్యక్రమం పట్టణంలోని జరగ గా , భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వం 2024 లో పెద్ద సంఖ్యలో క్రియాశీలక సభ్యత్వం చేయడం జరిగిందని, సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులకు కార్యకర్తలకు కార్యకర్తలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుల్తానాబాద్ మండల పార్టీ అధ్యక్షునిగా నాకు అవ కాశం ఇచ్చిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన కందుల శ్రీనివాసు ను నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మల్క భాగ్యలక్ష్మి, సంతోష్, రామస్వామి, రమేష్, శంకరయ్య, రమేష్, కుమార్ రెడ్డి, మహేష్, శేఖర్,శ్రీనివాస్, రామ్ రెడ్డి, మనికాంత్ ,కుమార్, బాలకృష్ణ, వెంకటేష్, రాజు, వెంకటేష్, మనోహర్, ముత్యరాజు, దశరతం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రానికి చెందిన వాలీ బాల్ క్రీడాకారులకు ఆది వారం రోజున క్రీడా దుస్తులను కరీంనగర్ కు చెందిన ప్రముఖ హాస్పిటల్ రాచకొండ స్కిన్ మైండ్ క్లినిక్ హాస్పిటల్ యాజ మాన్యం డాక్టర్ రమేష్,ప్రతి క్రీడాకా రులకు క్రీడా దుస్తులను అందజేశారు.క్రీడాకారులు యాజమాన్యం కు,డాక్టర్ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్రీడా కారులు గంగాధర్,కమలాకర్ రెడ్డి, కాజామీయా,సతీష్,నరేష్,శేఖర్, సాగర్,కేతన్ల ఉన్నారు.

## మూడు రోజులపాటు అర్హుల ఎంపిక

గోదావరిఖని ,ప్రభాతవార్త:

కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి అర్హుల ఎంపిక కొరకు ఈ నెల 21,22,23 తేదీలలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ), జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. 21వ తేదీ ఉదయం 1,2,11,12,21,22,31,32,41,42 మధ్యాహ్నం 3,4,13, 14,23,24,33,34,43,44 డివిజన్ లలో 22 వ తేదీ ఉదయం 5,6,15,16,25,26,35,36,45,46 మధ్యాహ్నం 7,8,17,18, 27,28 37,38,47,48 డివిజన్ లలో, 23 వ తేదీ ఉదయం 9,19,29,39,49, మధ్యాహ్నం 10,20,30,40,50 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో పేర్లు లేని వారు కొత్త రేషన్ కార్డులకు ఈ వార్డు సభల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. తమపేరు, కుటుంబసభ్యుల పేర్లు, ఆధార్ నెంబర్, చిరునామా, మొబైల్ నెంబర్ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# గంగాధర గడ్డపై గోదారమ్మ పరవళ్ళు

**ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి**
**నారాయణపూర్ రిజర్వాయర్ కు**
**ఎల్లంపల్లి జలాలను విడుదల చేసిన అధికారులు**
**ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు**



**గంగాధర.. ప్రభాత వార్త** గంగాధర మండలం నారాయణపూర్ పంపుల వద్ద గోదారమ్మకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే రైతులు సాగుచేసిన యేసంగి పంటలకు చివరి మడి వరకు సాగునీరు అందించడానికి గంగమ్మ తల్లి గంగాధర గడ్డపై అడుగు పెట్టింది. నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జలాలను విడుదల చేయడంతో గోదారమ్మ పరవళ్ళు తొక్కింది. చొప్పదండి నియోజకవర్గంలోని రైతుల సాగుచేసిన ఇంచు భూమి కూడా ఎండిపోకూడదన్న సదుద్దేశంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి లతో మాట్లాడి ఎమ్మెల్యే నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయించారు తాము సాగు చేసిన పంటలు ఎండ పోకుండా సకాలంలో నీటిని విడుదల చేయించిన మేడిపల్లి సత్యం కు రైతుల కృతజ్ఞతలు తెలిపారు చొప్పదండి నియోజకవర్గం లోని రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురి కావద్దని, రైతులు సాగు చేసిన చివరి మడి వరకు సాగునీరు అందిస్తామని భరోసా కల్పించారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఏనాడు జనవరి మాసంలో నీళ్లను విడుదల చేయించ లేదని పేర్కొన్నారు. పంటలకు నీరు అందించాలంటే రాళ్ల వాన పడి పంటలు నష్టపోయామని అనుకోవాలని రైతులతో దురుసుగా ప్రవర్తించిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులది. ప్రాజెక్టు వద్ద కరెంటు సమస్య ఉన్న అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించామని తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జలలను విడుదల చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి చొప్పదండి నియోజకవర్గం రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణిలో కార్మికులకు రక్షణ కరువు

**కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న**
**ఓసిపి 5 యాజమాన్యం**
**ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి**
**మడ్డి ఎల్లాగౌడ్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో కార్మికులకు రక్షణ కరువయ్యిందని, కేవలం ఉత్పత్తే ధ్యేయంగా యాజమాన్యం ముందుకు సాగుతుందని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు ఆరోపించారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. ఓసిపి 5లో ట్రైనింగ్ లేని ఆపరేటర్‌లతో వొల్వోలను నడిపించి ప్రమాదానికి ఓసిపి 5 అధికారులు కారణ మయ్యారని వారు ఆరోపించారు. అదేవిధంగా టెక్నీషియన్స్ లేకుండా మజ్దూర్‌లతో పనులు చేయించుతున్నారని, వారు ప్రమాదాలకు గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని వారు ఓసిపి 5 యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఓసిపి 5లో అధికారుల నిర్వాకం వల్ల శనివారం జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడని, ఓసిపి 5 యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని వారు ఆరోపించారు. ఓసిపి 5 యాజమాన్యం కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘంకు ప్రాధాన్యత ఇవ్వకుండా, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలలో కార్మికుల భద్రతపై తీసుకున్న నిర్ణయాలను అమలు చేయకుండా ఇతర యూనియన్ లతో చెట్టాపట్టాలేసుకుంటూ ప్రమాదాలకు కారకులవుతున్నారని వారు ఆరోపించారు. ఓసిపి 5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలను బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఓసిపి 5 యాజమాన్యంపై సింగరేణి ఉన్నాతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ 1లో కార్మిక కుటుంబాలకు మురికి నీటిని సరఫరా చేస్తున్నారని, కార్మిక వర్గం కష్టపడి సంస్థకు కోట్లాది రూపాయలు లాభాలు తీసుకవస్తే కార్మిక కుటుంబాలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడంలో ఆర్జీ 1 యాజమాన్యం వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. కొద్ది రోజుల్లో వేసవి కాలం వచ్చిందంటే ఇంకా ఇబ్బందులకు గురవుతారని, వెంటనే ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నీటిని సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కంపెనీ క్వార్టర్స్‌ను రిపేర్ కోసం కార్మికులు దరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి సమయం తీసుకుంటూ మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. అదేవిధంగా యూనియన్‌కు మెంబర్ షిప్ కార్యక్రమంలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, గుర్రం ప్రభుదాస్, గండి ప్రసాద్, ఉదయభాను, మాదిరెడ్డి శ్రీధర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, దొంత సాయన్న, కే.శ్రీనివాస రావు, బలుసు రవి, చెప్యాల భాస్కర్, ఆకునూరి శంకరయ్య, గొడిశెల నరేశ్, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్, కలవేణి రాజేష్, ఏగోలపు శంకరయ్య, కొప్పుల లింగయ్య, నంది నరేష్, సదా మల్లేష్, ఆకుల సురేష్, ఊరడి అంజయ్య, బి.కనకయ్య, జే.దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో నైపుణ్యత పెంచుకోవాలి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

క్రీడల పట్ల యువత నైపుణ్యత పెంచుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్ సెలక్షన్స్ జరిగాయి. ఈ పోటీలలో 18 బాలుర జట్లు, 8 బాలికల జట్లు పోటీలలో తలపడ్డాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో నైపుణ్యత పెంచుకోవాలని, క్రీడలు క్రమశిక్షణను పెంచుతాయని అన్నారు. జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల పోటీలో విజేతలైన వారిని త్వరలో వికారాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు మోటం రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, హాకీ క్లబ్ శాశ్వత అధ్యక్షులు తోట రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నీరటి రమేష్, సందీప్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ముత్యం రాజు, గందె శ్రీనివాస్, దామోదర్, రమేష్ పాల్గొన్నారు.



## చొప్పదండి వార్త

# బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా గుండేటి శివ శంకర్

**చొప్పదండి ప్రభాతవార్త**



చొప్పదండి పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు గుండేటి శివ శంకర్ భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయనను సన్మానించడం జరిగింది. రాబోయే రోజుల్లో బిజెపి బలోపేతానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని కోరుతూ ఈ సందర్భంగా నా నియామకానికి సహకరించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజన్నల రాజు, బిజెవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేశ్, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, బత్తిని ప్రశాంత్, గుర్రం సమరసింహా రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల శ్రీనివాస్, గవర్నర్ ఇల్లందుల కిషన్ హాజరయ్యారు. అనంతరం వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా అయితు రమేష్, ప్రధాన కార్యదర్శిగా గుడివాడ వెంకట సతీష్, కోశాధికారిగా రేణిగుంట రాజు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ సేవలో వైశ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని, కులమతాలకు అతీతంగా నిరుపేదలకు సేవ చేయడంలో వైశ్యులు ఎప్పుడు ముందంజలో ఉంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి రేణిగుంట్ల రాజు తో పాటు జిల్లా బాధ్యులు తంగళ్ళపల్లి రాజ భాస్కర్, రీజినల్ చైర్మన్ అయిత రమాదేవి, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ గందే ప్రవీణ్, జాంసాని రమేష్, రావికంటి నీలకంఠం, రావికంటి మధుబాబు, జిల్లా చైర్మన్ గుండా కేదారి, జోనల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు లంకెలపల్లి శరత్ కుమార్ తోపాటు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న చిన్న తప్పిదాల కారణంగా రోడ్డు ప్రమాదాలతో భారీ మూల్యం

**- ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**- మండల కేంద్రంలో బైక్ ర్యాలీ**

కొనరావుపేట, ప్రభాతవార్త.

వాహనాదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, దీని వల్ల వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతోపాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రోడుడ భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వాహనదారుడు క్రమశిక్షణతో వాహనాలు నడపటం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని, ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్



నియమాలపై వివిధ కార్యక్రమాలునిర్వహిస్తూ ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ ర్యాలీలో వేములవాడ రూరల్ సిఐ ఎం.శ్రీనివాస్, ఎస్ఐలు ప్రశాంత్ రెడ్డి, రాహుల్ రెడ్డి, పోలీసు సిబ్బంది, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# నిధులను రద్దు చేసి ఇబ్బందులు

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేవయ్య**

కొనరావుపేట, ప్రభాతవార్త.

గ్రామాల అభివృద్ధికి మంజూరు అయిన నిధులను రద్దు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు. ఆదివారం కొనరావుపేటలో ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని మూలవాగు వంతెనల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.52 కోట్లను మంజూరు చేయగా, కొత్తగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేయకపోగా, ఉన్న నిధులను రద్దు చేసి ఇతర పనులకు మళ్లీంచిందని అన్నారు. కొండాపూర్ పెంటి వాగుపై వంతెన కోసం రూ.5కోట్లు మంజూరు కాగా, పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను మధ్యలో ఆపేశారని అన్నారు. అదేమని అడిగితే బిల్లులు రావడం లేదని అంటున్నారని, అందుకే పనులు ఆపేశినట్లు తెలుపుతున్నాడని చెప్పారు. వారం రోజుల్లో పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని, లేకపోతే గ్రామస్తులతో కలిసి ఆందోళణ చేపడుతామని అన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం రైతు భరోసాపై మాట తప్పారని అన్నారు. ప్రకటించిన విధంగా రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎఎంసి మాజీ చైర్మన్ ప్రభాకర్ రావు, మాజీ సర్పంచ్ కెంద గంగాధర్, నాయకులు దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్, మందాల శ్రీనివాస్, శివజేత, శంకర్, దండు రవి తదితరులున్నారు.

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర మోచి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం వేములవాడలోని రాజా శ్రీ గార్డెన్స్‌లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కులం ఒక బలమని, బలగమని అన్నారు. మన పూర్వీకులు అనేక కులాలను ఒక సమూహంగా ఏర్పాటు చేసుకొని ఒకరికొకరు సహాయ, సహాకారాలు అందించుకే వారని తెలిపారు. కుల సంఘాలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. మోచి ఆత్మగౌరవ భవనం గురించి సిఎం రేవంత్ రెడ్డి, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు.

## రోడ్డు సేఫ్టీపై బైక్ ర్యాలీ

వేములవాడ, ప్రభాతవార్త.

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వేములవాడ పట్టణ



పోలీసు ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమ, నిబంధనలు, హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి.వీర ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ డ్రైవ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 35వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ను సన్మానించిన చిన్ననాటి స్నేహితులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతిని రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వపాఠశాలలో 198788 సంవత్సరంలో పదో తరగతి చదివిన చిన్ననాటి స్నేహితులు ఆదివారం శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ తమతో చదువుకున్న తోటి విద్యార్థి చెలుకల తిరుపతి రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించబడటం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు రావాలని స్నేహితులు ఆకాంక్షించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 198788 చదివిన పూర్వ విద్యార్థులతో పాటు తదితరులు ఉన్నారు.

# వేములవాడ వార్త

## ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

**- రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై మారుతి**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో వట్టెంల గ్రామం నుండి ఫాజల్ నగర్ గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ద్విచక్ర వాహన దారుల కు హెల్మెట్ మీద అవగాహన కల్పించారు వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ వాహన దారుడు రహదారి భద్రత మీద అవగాహన కలిగి ఉండాలని,మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని అన్నారు. రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహిస్తూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ నడపాలని కోరారు. ఈ కార్యక్రమం లో రూరల్ ఎస్సై మారుతి, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్,గ్రామస్తులు, వాహనదారులు, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎన్నారైల ఆర్థిక సహాయం

చందుర్తి జనవరి 19 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి వెంకటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్నారై మోతే బాబు రూపాయలు 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు, అలాగే బొజ్జ కిషోర్ ( దుబాయ్ ఎన్ఆర్ఐ) 25 కిలోల బియ్యం తో పాటు నెల రోజులకు సరిపడిపోయే నిత్యవసర సరుకులను స్థానిక కాంగ్రెస్ నాయకులు పులి సత్యం చేతుల మీదుగా అందజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల బాబు,వసంతరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు వైభవంగా కొనసాగుతున్న త్యాగరాజ ఉత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త.





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో త్యాగ రాజ ఉత్సవాలు రెండో రోజు వైభవంగా సాగుతున్నాయి. ఉదయం 8గంటలకు లక్ష్మినారాయణ భాగవతార్ హరికథ గానాన్ని ఆలపించారు. అపర్ణ భార్గవ కర్ణాటక గాత్రకచేరి, తిరుమల లతా సంగీత కచేరి విని శ్రోతలు మంత్రముగ్గులయ్యారు. త్యాగరాజ ఉత్సవాలను పట్టణ ప్రజలు రాజన్న దర్శనానికి వచ్చిన భక్తులు తిలకించారు.

# కాళేశ్వరం , మంథని బస్ స్టేషన్ల విస్తరణకు 4.90 కోట్ల నిధులు కేటాయించిన ఆర్టీసీ

మంథని ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం లోని మంథని, కాళేశ్వరం బస్ స్టేషన్లో ఆధునీకరణ కొరకు ఆర్టీసీ రూ.4.90 కోట్లు కేటాయించింది.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గ ప్రతిపాదన మేరకు కాళేశ్వరం నూతన బస్టాండ్ విస్తరణ, నిర్మాణానికి రూ. 3.95 కోట్లు, మంథని బస్టాండ్ విస్తరణ పనుల కోసం 95 లక్షలు ఆర్టీసీ కేటాయించింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే సరస్వతి పుష్కరాల దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయించాలని మరియు మంథని బస్టాండ్ విస్తరణ ఆధునికంగా మార్చడానికి 95 లక్షలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపగా ఆర్టీసీ సంస్థ, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు కేటాయిస్తూ అనుమతులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కాళేశ్వరం ,మంథని బస్టాండ్ విస్తరణ పనుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4.90 కోట్ల నిధులు మంజూరు చేయడంపై మంథని నియోజకవర్గ ప్రజలు, నాయకులు ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ కార్డుల మంజూరుకు శ్రీకారం

## చైర్‌పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:

కుల గణన ఆధారంగా రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం. నిర్దిష్ట ధృవీకరణ తర్వాత అర్హులైన సభ్యులందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయబడుతాయని మంథని మునిసిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ మీసేవ ద్వారా కుటుంబ సభ్యుల చేర్పుల కొరకు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగు తుందనీఅదే సమయములో ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులను కూడా అర్హత ప్రమాణాల ప్రకారం పరిశీలిస్తారనీ తెలిపారు.

**తాజా దరఖా స్తుల సమర్పణ :** ప్రస్తుతం కులగణన జాబితా పరిధిలోకి రాని వారు లేదా ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు (జాబితాలో లేని వారు) కొత్త రేషన్ కార్డు కోసం మంథని మునిసిపల్ పరిధిలో నిర్వహించే వార్డు సభ సమావేశాల్లో తాజా దరఖా స్తులను సమర్పించ వచ్చునన్నారు. అర్హులైన మరియు అవసరమైన వ్యక్తులందరికి రేషన్ కార్డు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# మానవత్వానికి మరో పేరు రేండ్ల దంపతులు

## -బాధితునికి నిత్యావసర సరుకులు అందజేత

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కారంగుళ్ళ మల్లయ్యకు గతంలో వెన్నెముక ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ అనంతరం మల్లయ్య పలు సమస్యలతో బాధపడుతూ నడవడానికి వీలు లేనంతగా కాళ్లు మెద్దు బారిపోయి నడవలేని పరిస్థితిలో ఉన్నాడు. కాగా ఇతరత్రా వృద్ధాప్య సమస్యలతో కూడా బాధపడుతున్నాడు. కల్వచర్ల గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు అన్ని తానై అండగా నిలుస్తున్న రేండ్ల శారద కుమారస్వామి దంపతులకు స్థానికులు మల్లయ్య బాధపడుతున్న విషయాన్ని తెలియజేశారు.విషయం తెలుసుకున్న రేండ్ల శారద కుమారస్వామి అతనిని పరామర్శించి తన సొంత ఖర్చులతో 25 కేజీల బియ్యం తోపాటు నిత్యావసర వస్తువులు అందించారు. ఎవరికి ఆపద వచ్చిన సరే సంకోచించకుండా తన వంతు తోచిన సహాయాన్ని అందిస్తున్న రేండ్ల దంపతులను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పదాల మొగిలి, కాట శంకర్, తాటి శంకర్, ముత్యం నాగరాజు, కారెంగుళ్ళ రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

వేములవాడ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి వేములవాడ అర్బన్ మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన పలువురు బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అవార్డు గ్రహీతలకు సన్మానం

రామగిరి ప్రభాతవార్త:



సెంటినరీ కాలనీలోని ఐఎన్టియుసి కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఓసీపీ టు పిట్ కార్యదర్శి రామిళ్ళ మనోహర్ ఆధ్వర్యంలో సింగరేణి రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా జార్ఖండ్ రాష్ట్రంలోని ధాన్బాద్ లో రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డును పొందిన బత్తుల రమేష్, అస్సాం సోల్ లో జరిగిన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్ లో జరిగిన పోటీలలో మూడవ బహుమతి గెలుపొంది నత్తాళ్లపల్లి నారాయణ గౌడ్ ను ఐఎన్టియుసి నాయకులు సన్మానం చేశారు.ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రెస్క్యూలో ఎన్నో కష్టనష్టాలను చూస్తూ, ప్రమాదకరమైన పరిస్థితుల్లో కూడా ప్రాణాలను తెగించి పోరాట పటిమ చూపిస్తూ విజయవంతంగా 25 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్నందుకు బత్తుల రమేష్ ను,కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఇంటర్ కల్చరల్ పోటీలలో జానపద నృత్యం విభాగంలో మూడవ స్థానం పొందిన తాళ్లపల్లి నారాయణ గౌడ్ ను అభినందించారు.వీరిద్దరు ఐఎన్టియుసి యూనియన్ నాయకులు కావడమే కాకుండా ఆర్జి 3 రెసిడెన్షియల్ కంపెనీ మెంబర్స్ గా ఉండడం తమకు ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో వీరిద్దరు ఇంకా ఉన్నత స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఐఎన్టిసి కుటుంబ సభ్యుల పక్షాన అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎల్లంకి రామారావు, సెంట్రల్ కమిటీ సోషల్ మీడియా కార్యదర్శి ఉయ్యాల కుమారస్వామి,మద్దె రాజకుమార్, బ్రాంచ్ సెక్రెటరీ నరెడ్ల శ్రీనివాసరావు, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీలు సందేల కుమార్,పీవీ గౌడ్, తిలిశ ఫిట్ సెక్రటరీ మండల కొమురయ్య, ఆఫీస్ ఇంచార్జ్ మంగయ్య, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్స్ పెద్ది సమ్మయ్య, బుద్దే సదానందం,వీడిశ 2 సేఫ్టీ కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్, మైన్స్ కమిటీ మెంబర్ సురేష్, క్యాంటీన్ కమిటీ మెంబర్ సత్తయ్య, నాయకులు శ్రీనివాస్, మేకల మారుతి, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో రోడ్డు భద్రత వారోత్సవాలు

## న-చందుర్తి బైక్ ర్యాలీ నిర్వహించిన పోలీసులు

**చందుర్తి జనవరి 19 ప్రభాత వార్త:**



రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు, స్థానిక పోలీసులు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ అశోక్, పోలీస్ సిబ్బంది నాగరాజ్ గౌడ్ వాహనదారులు పాల్గొన్నారు.

మంథని వార్త



# మంథనిలో సికో కాయి సిటోరియు కరాటే బెల్టు పోటీ పరీక్షలు

మంథని ప్రభాతవార్త:



సికో కాయ సిటోరియా ఆధ్వర్యంలో మంథనిలో ఆదివారం కరెంట్ బెల్ట్ లో పోటీపరిచి నిర్వహించారు. స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ లో శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో శిఖోకాయి షిటోరియు కరాటే బెల్టు పోటీ పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ పోటీ పరీక్షల్లో కతా మరియు కుమితి బ్లాక్స్ మరియు కిక్స్ టెక్నిక్స్ పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ బెల్ట్ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పలురకాల బెల్ట్ లకు అర్హత సాధించారు . ఎల్లో బెల్స్ 15 మంది ఆరెంజ్ బెల్స్ 15 మంది గ్రీన్ బెల్స్ పదిమంది బ్లూ బెల్స్ ఐదుగురు అర్హత సాధించారు ఈ పోటీ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినేర్గా పాలకుర్తి పాపయ్య మరియు మాట సంపత్ గారు వ్యవహరించారు ఈ పోటీ పరీక్షలకు ముఖ్యఅతిథిగా మంథని మున్సిపల్ చైర్మన్ పెండు రమ సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్ గారు మాజీ మార్కెట్ చైర్మన్ అజీమ్ ఖాన్ గారు బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, సందీప్ జపాన్ సిటోరియు కరాటే అకాడమీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సమ్మయ్య పాల్గొన్నారు. పలురకాల బెల్టులు అర్హత సాధించిన విద్యార్థులకు బెల్టులు మరియు సర్టిఫికెట్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్స్ నాగలి రాకేష్ కావటి శివ గణేష్ జడగల శివాని మెట్టు హాసిని ఎండి తైబా కే శ్వేత నందన తదితరులు పాల్గొన్నారు.

# గోయింగ్ ఇండియా ఆధ్వర్యంలో సేవా సదన్‌కు అంబులెన్స్ బహుకరణ

మంథని ప్రభాతవార్త:



బోయిన్ ఇండియా వారి సహకారంతో మంథని పట్టణంలోని శ్రీ సీతారామ సేవాసదన్ కు మంథని ప్రాంతానికి చెందిన ప్రవీణ రాజేశ్వర్ బోయింగ్ ఇండియా ప్రెసిడెంట్ జైన్ సహకారంతో అంబున్స్ ను అందించారు. ఆదివారం సీతానమసేవసాధన కార్యాలయం ముందు సీతారామ సేవ సదన్ స్థాపకుడు గట్టు నారాయణగురూజీ అందించారు. ఈ సందర్భంగా నారాయణ గురుజి మాట్లాడుతూ సీతారామ సేవా సదన్ మంథనికి కొత్త అంబులెన్స్ వాహనమును బోయింగ్ ఇండియా సంస్థ అందించిన పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కొత్త అంబులెన్స్ వాహనమును ప్రజలకు సేవ చేయుట కొరకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి అంబులెన్స్ వాహనము సేవలను ప్రజలకు వినియోగించనున్నామని ఆయన తెలిపారు. రజిత్ జైన్ తో పాటు యజ్ఞంభట్ల ప్రవీణ రాజేశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమములో సదన్ అధ్యక్షులు హరిబాబు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కార్యదర్శి దుద్దిల్ల గణపతి సంయుక్త కార్యదర్శి .ప్రషోద్ కోశాధికారి .అంబరీష్ సభ్యులు సువర్ణ చంద్రశేఖర్ ,.హరి , అవధానిగారి జ్యోతి .రాధా కృష్ణ తదితరులు పాల్గొనినారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని పరామర్శ

బుగ్గారం ప్రభాతవార్త 19జనవరి :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెగా విధులు నిర్వహిస్తున్న గడ్డం రమేష్ అమ్మ గారు రాజేశ్వరి ఆదివారం మరణించడం జరిగినది విషయం తెలుసుకొని రమేష్ ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. జగిత్యాల జిల్లా ట్రాస్మా అధ్యక్షులు బోయిన్ పెల్లి శ్రీధర్ రావు, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,కుటుంబాన్ని పరామర్శించారు. నివాళులర్పించారు. జగిత్యాల జిల్లా ట్రాస్మా అధ్యక్షులు బోయిన్ పెల్లి శ్రీధర్ రావు, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, నాయకులు గట్టు గంగయ్య, కాసర్ల భీమయ్య, దమ్మ నర్సింగం, రాజశేఖర్,తదితరులు రమేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించి సంతాపం తెలిపారు.

## సమతా సైనిక్ థళ్ జిల్లా అధ్యక్షునిగా కాయితి శంకర్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం సమతా సైనిక దళ్ జగిత్యాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు లింగన్న అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సమతా సైనిక్ ధళ్ జగిత్యాల జిల్లాజిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులుగా కాయితి శంకర్ ప్రధాన కార్యదర్శిగా మెట్టు దాస్, ఉపాధ్యక్షులుగా కోరు శంకర్ చెట్పల్లి నరేందర్ ,మద్దెల ఆనంద్ సహాయ కార్యదర్శులుగా మ్యాదరి శ్రీహరి, పుప్పాల గంగారెడ్డి కోశాధికారిగా తక్కల్ల దేవయ్య కార్యవర్గ సభ్యులుగా జూపల్లి నరేందర్ భూపాల సంజీవ్ కారంగుల వసంతరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికైన కార్యవర్గం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గడపాలె ,సంజయ్ భోధీ, నారాయణ వాగ్మారాలకు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జగిత్యాల జిల్లాలో సమతా సైనిక్ ధళ్ ను గ్రామ గ్రామాన విస్తరిస్తామని తెలిపారు.

## దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎబికెఎంఎస్‌బిఎంఎస్ కృషి

**బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారానికి అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ (ఎబికెఎంఎస్‌బిఎంఎస్) కృషి చేస్తుందని బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కేంద్ర కార్యవర్గ సమావేశం గోదావరిఖని మార్కండేయకాలనీలోని విశ్వహిందూ పరిషత్ భవన్‌లో అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ ఇండియా మాదిరిగా అలవెన్సులపై ఆదాయ పన్ను రియంబర్స్‌మెంట్ చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాలసిన విద్యుత్తు, బొగ్గు బకాయిలు సుమారు 33వేల కోట్లు వెంటనే సింగరేణి పరిశ్రమకు చెల్లించాలని, సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం కొరకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సింగరేణి ప్రాంతంలో ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికుల పిల్లల మెరుగైన విద్య కోసం సిబిఎస్ఇ సిలబస్ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని, బొగ్గు గనులలో జరుగుతున్న తరచూ ప్రమాదాల నివారణకు నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (భవిష్య నిధి) కార్యాలయం ధన్బాద్ నుండి హైదరాబాద్ ప్రాంతానికి తరలించాలని కోరారు. భవిష్యనిధిని పూర్తిగా ఆన్‌లైన్ చేసే ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. పెన్షన్ మొత్తంలో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి రాబోయే కమిటీ సమావేశంలో ఆర్థిక నిపుణులను చేర్చడం కోసం నిర్ణయం జరిగిందని తెలిపారు. ఎబికెఎంఎస్‌బిఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు మంద రమాకాంత్, పులి రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎతిపతి సారంగపాణి, సెంట్రల్ ట్రెజరర్ ఆకులహరిన్, కేంద్ర ఉపాధ్యక్షులు కారంపూడి శ్రీనివాస రాజు, కేంద్ర కార్యదర్శి మాదాసు రవీందర్, ఏరియా ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్, ఏరియా కార్యదర్శి సాయవేణి సతీష్, నాయకులు వడ్డేపల్లి కుమారస్వామి, గట్టు శ్రీనివాస్, అరుకాల ప్రసాద్, రౌతు రమేష్, నాతాడి శ్రీధర్ రెడ్డి, రాగం రాజేందర్, వెలబోయిన సుజంధర్, గుర్రం ప్రదీప్ కుమార్, జి.నరసింహులు, చెన్న సతీష్, పెంచాల వెంకటస్వామి, తాట్ల లక్ష్మయ్య, పోతరాజు భాస్కర్, తుమ్మ గట్టయ్య, పుప్పాల నాగేంద్ర ప్రసాద్, దుస్స భాస్కర్, పెద్దిరెడ్డి కిషన్ రెడ్డి

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

ఎస్ఐ అశోక్. రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్ఐ అశోక్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో ఇందిరాచౌక్ నుండి అంబేద్కర్ చౌరస్త వరకు నాయకులతో కలిసి ఎస్ఐ అశోక్ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరుగవన్నారు. వాహనాలు నడిపేముందు వాహ నర్సవీకరణ పత్రాలు, ఇన్సూ రెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న ద్విచక్ర వాహనదారుల్లో చాలా. మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లనే ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రం గంగనర్సయ్య, సూర యాదయ్య, మాడిశెట్టి అభిలాష్, లింగం, శ్రీనివాస్, గంగాధర్, పోలీస్ సిబ్బందితో పాటు యువకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రభుత్వ ఉపాధ్యాయుడి ప్రతిభ

జాతీయ స్థాయి ఉపాధ్యాయ శిక్షణకు ఎంపిక

చందుర్తి,ప్రభాతవార్త, జనవరి 19:



చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మేడికాల అంజయ్య జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన ఎన్ఈపి 2020 ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి మన రాష్ట్రం తరపున పాల్గొన్నారు. జాతీయ స్థాయి శిక్షణకు తెలంగాణ రాష్ట్రం నుండి ఆరుగురు ఉపాధ్యాయులకు అవకాశం లభించగా అందులో అంజయ్యకు చోటు లభించింది. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ పూర్ లోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సీసీఆర్టీ)లో శిక్షణలో భాగంగా,నూతన జాతీయ విద్యా విధానం లక్ష్యాలు, అమలు తీరుపై నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణనిచ్చారు. ఈ శిక్షణకు దేశంలోని వివిధ రాష్ట్రా లకు చెందిన 78 మంది ప్రతినిధులు హాజరయ్యారు. అంజయ్య రూపొందించిన వీడియో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో తెలంగాణ రాష్ట్ర భౌగోళిక స్వరూపం, రాష్ట్ర ఏర్పాటుకు దారి తీసిన పరిస్థితులు, రాష్ట్ర ప్రగతి, సంస్కృతి ,సాంప్రదాయాలు, పండగలు వాటి ప్రాముఖ్యత తదితరా అంశాలపై ప్రజెంటేషన్ లో వివరించారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంజయ్యను సీసీ ఆర్టి డిప్యూటీ డైరెక్టర్ రాహుల్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.కాగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా అంజయ్య సేవలను గుర్తించిన వోడాఫోన్, ఐడియా ఫౌండేషన్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ పురస్కారానికి ఎంపిక చేసింది. ఆయన సేవలను ప్రోత్సహించేందుకు 25 వేల స్కాలర్షిప్ ను ఈ సంవత్సరానికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా అంజయ్యను పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## సైదాబాద్ రైల్వే గేట్ నాలుగు రోజులు మూసివేత

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట నుండి బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్ 23 ఈ లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా సైదాబాద్ నుండి శాయంపేట గ్రామాల మధ్య కలిపే రహదారిపై గేట్ తేదీ 20 నుండి 24 వరకు మూసి వేయబడుతుందని, ఈ దారి గుండా వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే అధికారి, ఎస్ఎస్ఈ నార్త్ పివే కాజీపేట వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రతి గ్రామాల్లోనూ సీసీ కెమెరాలతో భద్రత కల్పించాలి

ఎస్సై శ్రీధర్ రెడ్డి

బుగ్గారం ప్రభాతవార్త 19 జనవరి:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల గోపులపూర్ గ్రామంలో ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గుడి మసీదు చర్చిల రక్షణ భద్రత కొరకు నేరాలు అరికట్టే విషయంలో ప్రతి గుడిలో మసీదుల్లో,చర్చిల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశాంశల్లో భాగంగా శనివారం మండలంలోని గోపులాపూర్ గ్రామం ముందడుగు వేసింది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ నిర్వాహకులు నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది ఎస్ఐ శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా సీసీ కెమెరాలు ప్రారంభించారు ఆలయ నిర్వహకులను అభినందించారు ఎస్సై శ్రీధర్ రెడ్డి రోడ్డు భద్రత వారోత్సవాలల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించి ప్రజలకు అవగాహనా కల్పించారు సీసీ కెమెరా పై అవగాహన కల్పించారు సీసీ కెమెరాలు ఊరిలో పలుచోట్ల దేవాలయాల్లో ఉంటే తప్పు చేయాలన్న ఆలోచన రాదన్నారు యువకులతో రోడ్డు భద్రత అవగాహన కల్పించారు ఆలయ నిర్వాహకులు బల్లూరి రామారావు, మల్యాల శంకరయ్య చిట్ల సన్నత్ గాజుల సాయి ఆది సంతు గ్రామపంచాయతీ సెక్రెటరీ ఎండి హమేర్ గ్రామ పోలీస్ అధికారి,హెడ్ కానిస్టేబుల్ పులి రవి పాల్గొన్నవారు ఒయూ జేఏసీ చైర్మన్ కల్లే మదన్ ఆర్.ఎం.పి మండల అధ్యక్షుడు ఎద్ద తిరుపతి బీర్ పూరి నగేష్ సీసీ కెమెరా టెక్నీషియన్ మోథం రాజు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలంలోని మల్లన్న పేట గ్రామ చెందిన భీమ నరసయ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ చేపించుకున్న అనంతరం ఇంటి వద్ద చికిత్స పొందుండగా ఆర్థిక పరిస్థితి గురించి తెలుసు కున్న అవారి చందు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు.చందు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు

## లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల అమలులో భాగంగా ఈనెల 21 నుండి 24 వరకు మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో సామ రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 21 వ తేది అబ్బాపూర్, అగ్గిమల్ల ,బీబీ రాజు పల్లె , భీమ్ రాజు పల్లె, దట్నూర్, గుంజపడుగు, వెంగలాపూర్, లలో 22 వతేది బొంకూర్, తిరుమలాపూర్, రంగధాముని పల్లె, ఇస్రాజ్ పల్లె, దమ్మన్నపేట, ఆత్మకూర్,23 వ తేది చందోలి, గోవిందు పల్లె, ఇబ్రహీంనగర్, లక్ష్మీపూర్, లోతునూర్, నంది పల్లె, రాపల్లి, 24 వ తేది చిల్వాకోడూర్, గంగాదేవి పల్లె, గొల్లపెల్లి, రాఘవపట్నం, శంకర్రావుపేట, తిరుమలాపూర్, వెనుగుమట్ల గ్రామాలలో గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని లబ్ధిదారులను గ్రామసభలోనే ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఎద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

కలెక్టరేట్ లో సోమవారం నాడు (20.01.2024) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి (ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ) సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో నిమగ్నం అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**చందుర్తి జనవరి 19 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ



ధ్యేయమని, గతంలో కూడా రైతు సంక్షేమం కోసం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు,ఆదివారం చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సనుగుల ఆధ్వర్యంలో నిర్మించిన కార్యాలయ భవనం స్టోరేజ్ గది,రామారావు పల్లి గ్రామంలో ఎరువుల గోదాం ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనుగుల మారుమూల ప్రాంతం అయినప్పటికీ రైతులకు సేవ చేయాలని ఆనాడు రైతుల ప్రయోజనార్థం సొసైటీ ప్రారంభం చేసుకోవడం అభినందనీయమన్నారు..సహకార సంఘాలు రైతులకు ఎన్నో సేవలు అందిస్తున్నాయని తెలిపారు.. గతంలో నష్టాల్లో ఉన్న సహకార సంఘాలు నేడు వాణిజ్య బ్యాంకులతో పోటీపడి రుణాలు ఇచ్చే స్థాయికి, ఉన్నత విద్య కు సహాయ సహకారాలు అందిస్తూ,రైతులకు సేవలు అందిస్తూ వ్యాపార పరంగా కూడా ముందుకు పోతుందన్నారు.. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి రైతు ను రాజుగా చేయడానికి సహకర సంఘాలను బలపేతం చేశారని తెలిపారు.. రైతులకు ఉచిత కరెంటు ప్రారంభం చేసి రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు.. ఆనాడు వారు ప్రారంభం చేసిన కోనుగోలు కేంద్రాలు నేటికీ నిర్విరామంగా కొనసాగుతున్నాయి అన్నారు.. రైతులకు సాగు నీరు అందించడానికి ఎంతో కృషి చేశారని మల్యాల గ్రామంలో 1737 కొట్లా తో ప్రాజెక్టుల నిర్మాణానికి అంకురార్పణ చేశారని కొనియాడారు, అప్పటి ఎమ్మెల్యే రాజేశ్వర రావు తన సత్య శోధన పుస్తకంలో రాస్తూ నా కంటె చిన్నవాడైన ఆది శ్రీనివాస్ మన ప్రాంతానికి నీటిని తీసుకురావడానికి కృషి చేశారని ఆయన అన్నారని గుర్తూ చేశారు. ఆనాడు వైఎస్ మరణించాక పోతే మన ప్రాంతంలో ప్రాజెక్ట్ లు పూర్తి అయ్యేవని అన్నారు..కానీ గత పది సంవత్సరాలుగా మన ప్రాంతంలోని ప్రాజెక్టులకు పడవు పడ్డాయని వాటిని నేడు మీ బిడ్డ పూర్తి చేసే బాధ్యత తీసుకున్నానని తెలిపారు.. 2009 మునిపే చందుర్తి, రుద్రంగి నాగారం, బండపల్లి జోగాపూర్ చెరువులను పూర్తి చేసుకున్నామని మళ్లీ ప్రజా ప్రభుత్వంలో మర్రిపల్లి,కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.. గతంలో ఎమ్మెల్యే గా గెలిచిన వారు ఆ పదవిని హోదకు చిహ్నంగా వాడుకున్నారే తప్ప మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదన్నారు.. రైతులకు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందజేయడానికి మన ప్రాంతంలో నూతన సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిందన్నారు.. ఎర్ర చేరవు పటేల్ చెరవులను గోదావరి జలాలతో నింపే ప్రక్రియ కార్యక్రమం చేపట్టడం జరుతుందన్నారు..ఆశిరెడ్డి పల్లె కొత్త చెరపు కూడా నీటితో నింపడం జరుగుతుందన్నారు, మన ప్రాంతంలో సమస్యలు పరిష్కారం చేస్తూ ముందుకు పోతున్నమన్నారు.. 1995 లో జడ్పీటీసీ గా పోటీ చేసినప్పుడు మీ బిడ్డగా భావించి రామరావు పల్లి, సనుగుల ఏకగ్రీవంగా మద్దతు తెలిపారని గుర్తు చేసుకున్నారు..రామారావు పల్లి నక్కపల్లి ,కిష్టంపేట రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.. మొన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన ప్రాంతంలో 1000 కోట్ల తో అభివృది పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు..రాష్ట్ర ప్రభుత్వం రైతుల పై వివిధ రూపాలలో 54 వేల కొట్లు రూపాయలు వె చ్చించిందన్నారు, దేశంలో ఏక కాలంలో ఒక సహోపేతమైన నిర్ణయం తీసుకొని ఏక కాలంలో 2లక్షల రుణాఫీ 21 వేల కోట్ల పైచిలుకు చేయడం జరిగిందన్నారు.ఇంచుమించు 1300 కోట్లతో పంటలకు పంట బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.. ఈ నెల 26 నుండీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డుల్లో పెరు లేని వారు ఈ నెల 21 నుండీ 24 వరకు గ్రామ సభలో తమ తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు..మన ప్రాంతంలో అదనంగా మరో 4696 ఇళ్లను మంజూరి చేయడం జరిగిందని పేర్కొన్నారు.. రైతు భరోసా కింద ఏడాదికి ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందన్నారు. జనవరి 16 నుంచి జనవరి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జనవరి 21 నుంచి జనవరి 24 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాలను జనవరి 26 నుంచి అమలు చేయడం జరుగుతుం దన్నారు.ప్రజలు సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ డైరెక్టర్లు జలగం కిషన్ రావు,ఏనుగు తిరుపతిరెడ్డి,వు చ్చిడి మోహన్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి,మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బోజ్జా మల్లేశం, నాయకులు నాగిరెడ్డి, అజయ్ రెడ్డి,ముస్కు ముకుంద రెడ్డి, ప్రముఖ వైద్యులు ముస్కు ముకుంద రెడ్డి సహకార సంఘం సీఈవో శ్రీ వర్ధన్ రైతులు పాల్గొన్నారు.

# అర్హుల గుర్తింపు సర్వే పక్కాగా నిర్వహించాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ**
**-మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు ఎంపీడీవోలు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం అర్హుల గుర్తింపు సర్వే పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ, ఇతర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల నుండి ఆదివారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు ఇప్పటికీ కార్డు లేని వారు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. అలాగే కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేస్తారని వివరించారు. ఈ అంశాలపై ఎలాంటి అపోహలు అవసరం లేదని స్పష్టం చేశారు. ఇది నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకోని వారు ఉంటే అర్జీలు ఇవ్వాలని అధికారులు సర్వే చేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు పంపిణీలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించాలని ఆయా శాఖ అధికారులు కలెక్టర్ ఆదేశించారు.సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అందుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లో వ్యవసాయ యోగ్యం కాని భూములను రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో సర్వే చేసి గుర్తించాలని మిగతా శాఖ అధికారుల నుండి సమాచారం తీసుకుని భూములను పక్కాగా గుర్తించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారుల వద్ద పంట సాగు వివరాలు, తహసీల్దార్లు వద్ద నాల భూముల కన్వర్షన్ వివరాలు పరిశీల న చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులందరికీ అందేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు వివరాలను గ్రామసభలు నిర్వహించి గ్రామ సభలో. చర్చిస్తామని , దరఖాస్తు చేసుకోని వారికి కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎస్ డీసీ రాధాభాయ్, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, ఏడీ మైన్స్ క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**



అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి రేషన్ కార్డులు అందిస్తామని , రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రేషన్ కార్డుల విషయం లో ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఆదివారం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో చిత్తశుద్ధితో సిఎం రేవంత్ రెడ్డి పనిచేస్తుంటే ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి,లు ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నారని అన్నారు. గత 10 ఏళ్ల కాలంలో బీ.ఆర్.ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క హామీని అమలు పరచలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అప్పటి సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించారని, బి.ఆర్.ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కొత్త కార్డులు అర్హులైన వారందరికీ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంక్షేమ పథకాలను అమలు పరుస్తుంటే హరీష్ రావు, కేటీఆర్ తెల్లారి లేచింది మొదలు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి తోడు బిజెపి అని అన్నారు. కుటుంబ ఆర్థిక స్థితి గతుల పైన అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వచ్చి ఇల్లు ఇల్లు తిరుగుతూ బీసీ, ఎస్సీ ,ఎస్టీ లపై సమగ్ర సర్వే చేస్తున్నారని రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం నిర్మించేందుకు ఐదు లక్షలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, చీకట్ల మొండయ్య, బిరుదు కృష్ణ, ధనాయక్ దామోదర్ రావు, వేగోళం అబ్బుయ్య , సతీష్, జానీ, పన్నాల రాములు, తిరుపతి, మేకల పోచం, కుమార్ కిషోర్ , ఈర్ల శేఖర్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యోగ్యం కానీ భూములను క్షేత్ర స్థాయిలో గుర్తించి తొలగించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



వ్యవసాయ యోగ్యం కానీ భూములను క్షేత్ర స్థాయిలో గుర్తించి తొలగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీ కోసం కొనరావుపేట మండలంలోని మర్రిమడ్లలో సర్వే కొనసాగుతుండగా, కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతు భరోసా పథకం సాగు చేసే రైతులందరికీ అందుతుందని, వ్యవసాయ యోగ్యం కానీ భూములను తొలగించాలని సూచించారు. రేషన్ కార్డుల కోసం పలువురు ప్రజలు కోరగా, త్వరలోనే ఇస్తామని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం మర్రిమడ్లలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల తరగతి గదులు, హాస్టల్ భవనం, డైనింగ్ హాల్, కిచెన్, స్టోర్ రూమ్ పరిసరాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రహారీ, బోర్వెల్ ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని ఎంపిడిఓను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేకాధికారి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, తహశీల్దార్ ప్రకాష్ రావు, ఎంపిడిఓ శంకర్ రెడ్డి తదితరులున్నారు.